# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | మంగళవారం, 13 - ఫిబ్రవరి - 2024 | సంపుటి : 16 | సంచిక : 220 | పేజీలు 08 | వెల : 6/-




## ఛలో నల్లగొండ సభకు

# సర్వం సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కృష్ణా జలాలపై తెలంగాణ రాష్ట్ర హక్కుల పరిరక్షణ కోసం కృష్ణా పరివాహక ప్రాంత రైతులను జాగృతం చే సేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా మంగళవా రం బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ చౌరస్తాలో నిర్వహించ తలపెట్టిన ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధమైంది. కృష్ణా జలాల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా బిఆర్ఎస్ పోరు బాట పట్టింది. సభ సజావుగా సాగేందుకు వీలుగా మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యుడు గుంతకండ్ల జగదీష్ రెడ్డి అన్నీ తానై ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో సభా స్థలిని ఏర్పాటు చేశారు. గులాబీ జెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. దీంతో నల్లగొండ పట్టణమంతా గులాబీ మయమైంది. పార్టీ అధినేత కెసిఆర్ ప్రసంగం కోసం పార్టీ క్యాడర్, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే ఇటీవలే రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సభ జరిగే రోజు నల్లగొండ పట్టణంలో వినూత్న రీతిలో పట్టణంలోని ప్రధాన చౌరస్తాల్లో పెద్ద పెద్ద ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేసి, వాటి ద్వారా గతంలో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ నల్లగొండ జిల్లాకు ఇచ్చిన హామీల వీడియో క్లిప్పింగ్‌లను ప్రసారం చేస్తామని వెల్లడించారు. అలాగే మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం ఛలో నల్లగొండ సభను అడ్డుకుని తీరుతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మంగళవారం కృష్ణా జలాల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ఛలో నల్లగొండ సభపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## భువనగిరిలో రెక్కలు విప్పుకుంటున్న

# సుపారి గ్యాంగ్?



**గ్యాంగ్ స్టార్ నయీమ్ పోలీసుల ఎదురుకాల్పులలో మృతి చెంది 6 సంవత్సరాలు**

**సాదా కాగితాలను సృష్టించి పట్టా భూములను కాజేసేందుకు నయీమ్ మాజీ అనుచరుల ఎత్తుగడలు?**

**కోర్టులో సివిల్ కేసు పెండింగ్‌లో ఉన్న వత్తాసు పలుకుతున్న మండల రెవెన్యూ అధికారి ?**

**యాదాద్రి జిల్లా కలెక్టర్, రాచకొండ భువనగిరి డిసిపికి బాధితుడి ఫిర్యాదు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన గ్యాంగ్ స్టార్ నయీమ్ పోలీసుల ఎదురు కాల్పులలో 8 ఆగస్టు 2016లో మృతి చెందిన విషయం విధితమే. అతని మరణానంతరం అతని అనుచర గణం అజ్ఞాతంలోకి వెళ్లిన విషయం కూడా తెలిసిందే. మరికొందరిపై పదుల సంఖ్యలలో సిట్ కేసులు నమోదు కావడంతో వారు కోర్టుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న విషయం కూడా తెలిసిందే. మరికొందరైతే గుట్టు చప్పుడు కాకుండా పట్టేదారులను బెదిరించి భూములను లాక్కునేందుకు విఫల ప్రయత్నాలు చేసి పలు క్రిమినల్ కేసులను ఎదుర్కొం టున్న విషయం కూడా తెలిసిందే. మరి కొందరైతే గుట్టు చప్పుడు కాకుండా సుమారు 45 సంవత్సరాల క్రితం తెల్ల కాగితంపై కొనుగోలు చేసిన్నట్లు సృష్టించుకొని, సదరు పట్టేదారుడిని హతమార్చి వారి పేర పట్టా పాసుబుక్‌లను అందించే విధంగా హైదరాబాద్‌కు చెందిన సుపారీ గ్యాంగ్‌కు రూ.25 లక్షలను ఇచ్చి కాలం గడిచిపోవడంతో వారి మధ్య గొడవలు గ్రామంలో వెలుగు చూడటం, కిడ్నాప్‌లు ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకున్న విషయం గ్రామస్థుల ద్వారా తెలిసిందని ఫిర్యాదు దారుడు అతని ఫిర్యాదులో పేర్కొ న్నాడు. జమ్మాపురం మాజీ గ్రామపంచాయతీ సర్పంచ్ చిన్న బత్తిని బెంజిమెన్ సిట్ కేసులు ఎదుర్కొంటూ ఇటీవల కాలంలో వృత్తి చెందినట్లు తెలిసింది. ఆయన మరణానంతరము అతని గ్రామా నికి చెందిన మాజీ అనుచరులు గ్రామంలో పట్టేదారులకు బెది రింపులకు పాల్పడట ంతో భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసులు ఉన్నట్లు ఫిర్యాదు దారుడు ప్రతి సోమవారం నిర్వహించు జిల్లా ప్రజావాణీలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, రాచకొండ డిసిపి లకు అందచేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

### వివరాలలోకి వెళ్లితే

భువనగిరి మండలం కోనూరు గ్రామ శివారులో సర్వే నెంబర్ 34/అ2 లో కలిగి ఉన్న 3 ఎకరాల 16 గుంటల భూమిని అసలు పట్టేదారు కుటుంబ సభ్యుల నుండి ఖాజా మోహినొద్దిన్ అను ఫిర్యాదు దారుడు 2015లో అగ్రిమెంట్ చేయించుకుని భువనగిరి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంట్ నెంబరు. 4960/2016 తేది 30/03/2016న రిజిస్ట్రేషన్ చేయించుకుని, అదే సంవత్సరంలో గ్రామ రెవెన్యూ రికార్డులో మోటేషన్ చేయించుకొని పట్టేదారుగా నమోదయ్యాడు. అనంతరం అతనికి తెలంగాణ పాస్ బుక్ నెంబర్. టి30050090368 ద్వారా రైతుబంధును పొందుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. గ్యాంగ్ స్టార్ నయీమ్ బ్రతికున్న రోజులలో కోనూరు రెవిన్యూ గ్రామం మధిర జమ్మాపురం గ్రామపంచాయతీ చెందిన మాజీ సర్పంచ్ చిన్న బత్తిని బెంజిమెన్, అతని అనుచరులు అప్పట్లో అతని అనుచరులుగా చలామణి అయ్యారు. వారు జమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలోని శికం కాలువ, పట్టా భూములలోని మట్టిని ప్రభుత్వ

మిగతా 8లో..

# స్వరాష్ట్రంలోనే అన్యాయం!

**కృష్ణా జలాల్లో రాష్ట్ర హక్కులను బీఆర్ఎస్ సర్కారు పట్టించుకోలేదు**

**శాసనసభలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఫైర్**

**ఏపీ నీళ్లు తరలించుకుపోతున్నా కేసీఆర్, హరీశ్‌రావు అభ్యంతరం చెప్పలేదు**

**కేంద్రం తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలు ఇస్తే ఒప్పుకున్నారు**

**కొత్త ప్రాజెక్టులకు నీటి కేటాయింపుల గురించి పట్టించుకోలేదు**

**జగన్ సీఎం అయ్యాక పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని 92,500 క్యూసెక్కులకు పెంచుకున్నారు**

**కృష్ణా జలాల వాటాపై అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్**

**కేసీఆర్ సభకొస్తే తేలుస్తాం: సీఎం రేవంత్**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నదీ జలాల విషయంలో ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటయ్యాకే తెలంగాణకు ఎక్కువ అన్యాయం జరిగిందని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. జలాల్లో ఏపీకి ఎక్కువ వాటా ఇచ్చినా,

మిగతా 8లో..

# సంతకాలు పెట్టి అప్పగించారు

**పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించలేదు**

**నీటిపారుదల మంత్రి ఉత్తమ్ కుమార్ మాటలన్నీ ఉత్తవే : హరీశ్ రావు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గడిచిన పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ కేంద్రానికి ప్రాజెక్టులు అప్పగించలేదని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రాజెక్టుల విషయంలో ఉత్తం మాటలు ఉత్తవే అని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే ప్రాజెక్టులను సంతకాలు చేసి కేంద్రానికి అప్పగించిందని ఆరోపించారు. ప్రాజెక్టుల అప్పగింత కుదరదని మాజీ సిఎం కెసిఆర్ రెండో అపెక్స్ భేటీలోనే స్పష్టం చేశారని గుర్తు చేశారు. మంగళవారం(ఫిబ్రవరి 13) తాము నల్గొండలో సభ పెట్టినందువల్లే అసెంబ్లీలో కృష్ణా ప్రాజెక్టులపై తీర్మానం పెట్టారని వాఖ్యానించారు. రాష్ట్ర శాసనసభలో సోమవారం కృష్ణా ప్రాజెక్టులు, కెఆర్ఎంబి సంబంధిత అంశాలపై ప్రవేశపెట్టిన తీర్మానంపై అధికార, ప్రతిపక్ష నాయకుల మధ్య హెూరాహెూరీగా మాటల యుద్ధం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కెసిఆర్ ప్రభుత్వం వల్ల రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందని ఆరోపించగా, దీనిపై మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ టి.హరీశ్ రావు ధీటుగా సమాధానం ఇచ్చారు. బిఆర్ఎస్‌పై బురద జల్లేందుకు ఉత్తమ్‌కుమార్ రెడ్డి

మిగతా 8లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
13-02-2024



## దళిత మహిళలపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

దళిత మహిళ పై దాడి చేసిన నిందితులందరినీ కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మద్దెల బాగయ్య డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులతో కలిసి జిల్లా ఎస్పీ సింధు శర్మకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ దళిత మహిళను వివస్త్రను చేసి ఇష్టానుసారంగా ప్రైవేట్ పార్ట్స్ పై కారంపొడి చల్లి దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకే జిల్లా ఎస్పీ సింధు కి ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయంలో ఇప్పటివరకు 9 మందిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్పీ తెలిపారని ఈ కేసులో ఇంకా ఎంతమంది ప్రమేయం ఉన్న అట్టి వ్యక్తులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రామారెడ్డి మండల అధ్యక్షులు గజ్జల చిన్న రాజు,లింగంపేట మండల అధ్యక్షులు మన్నె నరేష్,సదాశివనగర్ మండల అధ్యక్షులు భూపల్లి కవిన్,మండల కన్వీనర్ జగ్గ బాలరాజు,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చిన్నం రాజయ్య,సోషల్ మీడియా కోఆర్డినేటర్ మద్దెల సత్యం,సీనియర్ భూపల్లి గణేష్ పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తలు పాటించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ (ఐ.యస్.ఆర్ డి) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సదాశివ నగర్ మండల కేంద్రంలో ఆదర్శ, అభ్యుదయ గ్రామ సంఘాల అధ్యక్షులకు మానవ అక్రమ రవాణ, సామాజిక మాద్యమల వల్ల ఎదురవుతున్న సమస్యలు, మాదక ద్రవ్యాల వినియోగం యువత విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. సంస్థ నిర్వాహకులు అమృత రాజేందర్ మాట్లాడుతూ ఒకప్పుడు పట్టణాలకు పరిమితం అయిన మాదక ద్రవ్యాల వినియోగం నేడు గ్రామాలకు ఇంటిలోకి వచ్చింది మాదక ద్రవ్యాల వినియోగం వల్ల విద్యార్థులు యువత, కుటుంబ సభ్యులు తమ ఉజ్వల భవిష్యత్తును ఇబ్బంది కర పరిస్థితులలో తీసుకెళ్తున్నారు. ఈ వ్యసనాల వల్ల కుటుంబాలకు కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. భావి భారతం ఆరోగ్య భారత దేశం గా నిర్మిద్దాం అని, సామజిక మాధ్యమాలు నేటి పరిస్థితులలో వినియోగం విపరీతంగా పెరిగిపోయింది విద్యార్థులు తెలిసి తెలియని వయస్సులో ఆకర్షణ ఆనందం వ్యామోహం లో ఉండి వారి జీవితాలను ఇతర వ్యక్తులకు తాకట్టు పెడుతున్నారు ఎక్కువ సమయం సామాజిక మాధ్యమాల్లో గడపకుండ చదువుపై దృష్టి సారించేల చూడాలని తల్లి తండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరం అని సూచించారు. బాలికలకు సమస్యలు ఎదురైతే ధైర్యంగా ఎదుర్కోవాలని, టోల్ ఫ్రీ నంబర్ లు సైబర్ క్రైమ్ 1930, చైల్డ్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181 సమస్యల్లో ఉన్నప్పుడు సంప్రదించండి అని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తుల నుండి ఓటిపీ లు చెప్పడం గానీ లింక్ లు గానీ ఓపెన్ చేయడం చేయకూడదు అలా చేయడం వల్ల మన బ్యాంక్ అకౌంట్ లో ఉన్న నగదు తస్కరించే అవకాశాలు ఉన్నాయి సైబర్ నేరాల గురించి ప్రతీ ఒక్కరికీ అవగాహన అవసరం అని తెలిపారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రవళి, విఠల్ రావు,సీసీ నరేందర్ రెడ్డి, గ్రామ సంఘాల అధ్యక్షులు ఇంద్ర,సాయవ్వ, పర్యవేక్షణ సమాఖ్య సిబ్బంది లత, మహిళ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.




## డిసిసిబి డైరెక్టర్ శరత్ కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ శరత్ ని పరామర్శించిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .నిజామాబాద్ డీసీసీబీ డైరెక్టర్, కల్దుర్కి సొసైటీ ఛైర్మెన్ శరత్ మాతృమూర్తి నాగేశ్వరి ఈ నెల 4 వ తేదీన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకుని సోమవారం సిద్దాపూర్ గ్రామం లోని శరత్ ఇంటికి వెళ్ళి వారి అమ్మగారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించా.రుశరత్ కుటుంబాన్నిపరామర్శించిన భాస్కర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.పరామర్శించిన వారిలో బాన్సువాడ మండల నాయకులు దొడ్ల వెంకట్ రామ్ రెడ్డి , తదితరులు, ఉన్నారు.

## బాన్సువాడలో ఏకాదశ(11 రోజుల) భవాని దీక్ష మాల ధారణ మహెూత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని సంగమేశ్వర్ కాలనీలో శ్రీ కనక దుర్గాదేవి స్థిర ప్రతిష్ట మహెూత్సవ వేడుకలు 23వ తేదీ వరకు ఐదు రోజులపాటునిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 19న అమ్మవారి ఊరేగింపు, ఫిబ్రవరి 20 ,21, 22, తేదీలలో ప్రతిష్ట మహెూత్సవములు, 23వ తేదీ శుక్రవారం బోనాల పండుగ మహెూత్సవం చేపట్టనున్నట్లు వారు పేర్కొన్నారు. ఫిబ్రవరి 11 నుండి 23వ తేదీ వరకు చిన్నమ్మ వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలునిర్వహిస్తున్నారు. 16 మంది భక్తులు అమ్మవారి మాలధారణ చేపట్టారు. శ్రీ భవాని మాల ధరించిన వారిలో గురుస్వాములు సింగీతం విజయ్ కుమార్, అంబిలిపుర్ రాజు, స్వాములు దావుగారి విట్టల్, గుండా గంగాధర్, గైని మొగులయ్య, పెయింటర్ ఇందూరి శ్రీనివాస్, మగిడి రాఘవేంద్ర, డీజే అరుణ్, కొట్టం జగన్, పుట్టి సాయిలు, తదితరులు, ఉన్నారు.

## ఐదు సార్లు రక్తదానం చేసిన బారాస నాయకుని సన్మానించిన నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్స్ వాడ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత బాన్స్ వాడ నియోజకవర్గం శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి ని జన్మదినం సందర్భంగా సార్ ని కలసి జన్మదిన శుభాకాంక్ష లు తెలిపిన సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం కు ఏర్పాటు చేసిన రక్త దాన శిభిరం లో వరుసగా ఐదు సార్లు రక్త దానం చేసిన బాన్స్ వాడ ఆత్మ కమిటీ డైరెక్టర్, బి ఆర్ ఎస్ మండల పార్టీ కోశాధికారి మన్నె చిన్న సాయిలు నుబోర్లంగ్రామ నాయకులు అభినంధించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో బాన్స్ వాడ ఏఎంసి చైర్మన్ నెర్రె నర్సింలు, బాన్స్ వాడ మండల రేడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, బాన్స్ వాడ మండల బి ఆర్ ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బి ఆర్ ఎస్ నాయకులు పట్లోళ్ల పర్వారెడ్డి, పుట్టి లక్ష్మణ్, సున్గురు సత్యం, కమ్మరి గంగారాం, భయ్యని మొగులయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## కిచెన్ షెడ్డు కు నిధులు మంజూరు



టైమ్స్ ఆఫ్ వార్తా- సదాశివనగర్

సదాశివనగర్ మండలం భూంపల్లి ఉన్నత పాఠశాలలో కిచెన్ షెడ్డు లేక విద్యార్థులకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని వంట చేయడానికి అవస్థలు పడు తున్నారని మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు సోమవారం జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ దాని మరమ్మత్తుల కోసం లక్ష రూపాయలు నిధులు మంజూరు చేశారు. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోతే విద్యాబోధన ఇబ్బందులు ఏర్పడతాయని అటు వంటి సమస్యకు అధిక ప్రాధాన్యత నిస్తానని ఈ సందర్భంగా ఎంపీ అన్నారు. కిచెన్ షెడ్డు కు నిధులు మంజూరు చేసిన ఎంపీకి విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని మార్కండేయ ఆలయంలో సోమవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఉమ్మడి నిజాంబాద్ జిల్లాల డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు డిసిసిబి చైర్మన్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్ పద్మశాలి సంఘం బాన్సువాడ మండల అధ్యక్షుడు డాక్టర్ అచ్చు కట్ల జీవన్, ప్రతినిధులు అనిల్, లక్ష్మణ్, మారుతి, ఏర్ల విజయలక్ష్మి, తోపాటు పద్మశాలి సంఘం సభ్యులు తదితరులు ,పాల్గొన్నారు.

## సరస్వతి స్వాముల బాసర పాదయాత్ర ప్రారంభించిన పోచారం శంబురెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలోని సరస్వతి దీక్ష స్వాముల భక్తులు బాసర పాదయాత్రకు వెళ్తున్న సందర్భంగా ఆలయ ధర్మకర్త పోచారం శంభూ రెడ్డి పాదయాత్ర ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సాములు భక్తులు పాదయాత్రగా బాసరకు వెళ్లి సరస్వతి దేవిని వసంత పంచమి రోజున దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు. రోజురోజుకు స్వాముల భక్తుల సంఖ్య పెరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ విద్యా జ్ఞాన సరస్వతి దేవి ఆలయ ప్రధాన అర్చకులు కాశి సంతోష్ శర్మ, విజయ్ కుమార్, తో పాటు దీక్ష గురుస్వాములు, మాత స్వాములు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్‌లపై వస్తున్న పుకార్లు అవాస్తవం

**అందరి మేలు కోరే మమ్మల్ని ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదు**

**మేమంతా ట్రాన్స్ జెండర్ గుర్తింపు కార్డు ఉన్నవారమే**

**విలేకరుల సమావేశంలో ట్రాన్స్ జెండర్లు**

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ట్రాన్స్ జెండర్లను కిడ్నాపర్లుగా చిత్రీకరిస్తూ కొందరు తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పిల్లలను ఎత్తుకుపోతున్న వారమని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు అవాస్తవమని ట్రాన్స్ జెండర్స్ రక్ష, జరీనా, శ్యామల అన్నారు. సమాజంలో తాము కూడా మనుషులమేనని మమ్మల్ని గుర్తించాలని కోరారు. గత 15 రోజులుగా ఎక్కడికి వెళ్లినా తమను కిడ్నార్లుగా భావిస్తున్నారని, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము పొట్టకూటి కోసం భిక్షాటన చేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, కానీ కొందరు తమను కిడ్నాపర్లు అంటూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా నగరంలో ఉంటున్నామని, తాము పిల్లలకు, పెద్దలకు ఆశీర్వాదాలు ఇస్తమే తప్ప, వారికి ఎలాంటి హానీ చేయమని చెబుతున్నారు. ఇటీవల తాము భిక్షాటన కోసం వెళితే, తమను కిడ్నాపర్లు అంటూ, సోషియల్ మీడియాలో ఫోటోలను పోస్ట్ చేశారని, ఇది మంచి పద్ధతి కాదని, ఎవరైనా తప్పు చేస్తే పోలీసులకు అప్పజెప్పాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దన్నారు. ఆర్మూర్, రుద్రూర్ లలో సోషల్ మీడియాలో తమపై కొందరు కావాలని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తమపై సమాజంలో ఇప్పటికే చిన్నచూపు ఉందని, ఇలాంటి పుకార్లు వదంతులు చేయడం వలన ప్రజలు తమను అసహించు కునే అవకాశం పెరుగు తుందని వాపోయా రు. దయచేసి తమపై లేని పోని ఆరోపణలు చేయడం సరికాద న్నారు. ఇప్పటికే తాము సమాజంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొం టున్నామని, ఎవ్వరూ ఉద్యోగాలు ఇవ్వక పోవడంతో బిక్షాటన చేస్తూ జీవనం గడుపు తున్నామ న్నారు. ఇలా పుకార్లు చేయడం వల్ల తమ బ్రతుకు ఆగమ్యగోచరంగా మారనుందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరి మేలు మాత్రమే కోరుకుంటామని, అడుక్కుని తిని బ్రతికే తమపై కావాలని కొందరు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. తమ అందరికీ ట్రాన్స్ జెండర్ గా గుర్తింపు కార్డులు ఉన్నాయన్నారు. ట్రాన్స్ జెండర్స్ కానివారు ఎవరైనా తమ చుట్టుపక్కల కనిపిస్తే తామే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసి వారిని అప్పగిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లా ప్రజలు అర్థం చేసుకొని అందరితో పాటు తాము బ్రతికేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో హారతి, గంగా, ప్రియా, ప్రజ్ఞా, అలకనంద, తదితర ట్రాంజెండర్లు పాల్గొన్నారు.




## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్తా - సదాశివనగర్

సదాశివనగర్ మండల కేంద్రంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నంది విగ్రహం నుండి శివాలయం వరకు కలశాల తో ఊరేగింపు నిర్వహించారు. శివాలయంలో పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు బిట్ల శంకర్, గ్రామ అధ్యక్షులు నాగరాజు, మామిడాల శ్రీనివాస్, కావేరి నారాయణ, ప్రతినిధులు మార సత్యనారాయణ, బిట్ల రాందాస్, ఆనంద్ ,సదానంద్, బండ్ల శంకర్, పెద్ద నరసింహులు,సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
13-02-2024


# ప్రజల ముంగిట్లోకి కేంద్ర ప్రభుత్వ పథకాలు

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2 కు విశేష స్పందన

## వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ఎం.పీ ధర్మపురి అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల ముంగిట్లోకి తేవడం జరిగిందని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ అన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గాయత్రి నగర్ లో నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర 2 కార్యక్రమానికి నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ కేంద్ర పథకాల గురించి అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందని స్పష్టం చేశారు. అన్ని వర్గాల వారు అభివృద్ధి చెందాలనే అకుంఠిత దీక్షతో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇప్పటికే వీటిని చాలామంది వినియోగించుకుని లబ్ధి పొందుతున్నారని గుర్తు చేశారు. ఆయా పథకాల ద్వారా ప్రయోజనం పొందిన వారిచే సభలో వారి అనుభవాలను, అనుభూతులను స్వయంగా వివరింపజేశారు. అర్హులైన లబ్ధిదారులు అందరికీ పథకాల ప్రయోజనాలు అందుతాయని, అందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ప్రస్తుతం సంకల్ప యాత్ర ద్వారా మీ ముంగిటకు వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్ - పి ఎంజెఏవై, పీఎం ఉజ్వల యోజన, పీఎం పోషణ అభియాన్, జన్ దన్ యోజన, జీవన్ జ్యోతి బీమా యోజన, సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, ముద్ర యోజన తదితర పథకాల గురించి సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ పథకాల కింద దరఖాస్తులు సైతం స్వీకరించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. స్థానికులతో సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. అంతకుముందు పీఎం ఉజ్వల స్కీం కింద దరఖాస్తు చేసుకున్న వారికి అక్కడికక్కడే గ్యాస్ కనెక్షన్ తో పాటు శాంక్షన్ లెటర్లు, గ్యాస్ సిలిండర్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిబిసి ఎఫ్ పిఓ ధర్మ నాయక్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు సుమిత్ర కిషోర్, మల్లేష్ యాదవ్, నారాయణ, ద న్యూ ఇండియా ఇన్సూరెన్స్ సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్యామ సుందరి, మున్సిపాలిటీ మేనేజర్ రమేష్, కెనరా బ్యాంక్ మేనేజర్ శివచరణ్, ఆఫీసర్ వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

# సిసి రోడ్లు పనులు ప్రారంభం



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె సోమవారం మండల పరిధిలోని అన్నారిగూడెంలో సిసీ రోడ్ల నిర్మాణం పనులు ప్రారంభం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షలు కీసర సంతోష్ రెడ్డి చెప్పారు నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఉత్తమ్ పద్మావతి రెడ్డి సుమారు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు సీసీ రోడ్ల శంకుస్థాపనలో ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్ గ్రామశాఖ అధ్యక్షులు మేధారమట్ల వెంకటనారాయణ మాజీ సర్పంచ్ లు గుడిపూడి వెంకటేశ్వరరావు సీత శ్రీనివాస్ యాదవ్ మాజీ ఉప సర్పంచ్ లు రెడ్డిమాళ్ళ సత్యం, ఏలూరి సత్యనారాయణ, మాజీ వార్డు మెంబర్లు దున్నపోతుల రవి, ఏలూరి పార్వతి వెంకటేశ్వర్లు గ్రామ నాయకులు పోటు ముఖర్జీ, దున్నపోతుల వీరమళ్ళు, దున్నపోతుల అంజయ్య, యూత్ అధ్యక్షులు దున్నపోతుల వెంకటరమణ, బతెం సైదులు, ఏలూరి కృష్ణ, పోటు వాసు, కార్ణేశ్వరవు, తుపాకుల నాగేశ్వరావు రావిల్ల మల్లయ్య, సిద్దార్థ, వీరయ్య నాగరాజు, మరియు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరు పేదలకే ఇండ్లు పంపిణీ చేస్తాం

## డబుల్ బెడ్ రూం ల కోసం డబ్బులు కట్టిన వారు వాపస్ తీసుకోండి

## ఇల్లు లేని అర్హులను ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తిస్తాం

## కాంగ్రెస్ నాయకులు సుదగాని నగేష్,



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్న గూడూరు మండలంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల రాంరెడ్డి అధ్యక్షతన మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుధగాని నగేష్ గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బీ ఆర్ ఎస్ ప్రభుత్వం నిర్మించిందని అప్పటి బీ.ఆర్.ఎస్.నాయకులు ఇల్లు కేటాయిస్తామని ఒక్కొక్కరి దగ్గర నుంచి డబ్బులు తీసుకున్నారు కానీ ఇళ్ళ కేటాయింపులు చేయలేదని విమర్శించారు.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అర్హులైన ఇల్లు లేని నిరు పేదలకే ఉచితంగా పంపిణీ చేస్తామని అన్నారు.ఇప్పటికైనా డబ్బులు చెల్లించిన భాదితులు సదరు బీ.ఆర్.ఎస్ నాయకుని నుంచి తిరిగి వసూల్ చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో ఇల్లు లేని నిరు పేదలకే ఇల్లు కేటాయిస్తాం ఎవరి మాటలు నమ్మొద్దు మోసపోవద్దని అన్నారు.డబ్బులు వసూల్ చేసుకోకుంటే మీరే నష్టపోతారని వివరించారు.మీకు అండగా కాంగ్రెస్ పార్టీ తరుపున మేము సిద్ధంగా ఉన్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రావుల ప్రమోద్ రెడ్డి, మరియూ వడ్లకొండ ఆధాం,జహంగీర్ పాషా,గంగరబోయిన శ్రీను, దాసరి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# తుది దశకు చేరుకున్న ఈవీఎంల ఎఫ్.ఎల్.సి ప్రక్రియ

## పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ (ఎఫ్.ఎల్.సి) ప్రక్రియ తుది దశకు చేరుకుంది. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు క్రమం తప్పకుండా ప్రతిరోజూ ఈ.వీ.ఎం గోడౌన్ ను సందర్శించి ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగానే సోమవారం సైతం కలెక్టర్ ఎఫ్.ఎల్.సి ప్రక్రియను నిశితంగా పరిశీలన జరిపారు. గడిచిన వారం రోజుల నుంచి నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుండగా, ఇప్పటివరకు ఎన్ని ఈవీఎం ల ప్రాథమిక పరిశీలన పూర్తి చేశారు, ఇంకెన్ని ఈవీఎంల పరిశీలన జరపాల్సి ఉంది.. తదితర వివరాల గురించి కలెక్టర్ సంబంధిత ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 2,904 బ్యాలెట్ యూనిట్లు, 2,014 కంట్రోల్ యూనిట్లు, 2,345 వీ.వీ.ప్యాట్ లకు గాను ఆదివారం నాటికే బీ.యులు 57 శాతం, సీ.యులు 74 శాతం, వివి.ప్యాట్లు 58 శాతం ప్రాథమిక పరిశీలన పూర్తయ్యిందని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మరో రెండు రోజుల్లో ఎఫ్.ఎల్.సి ప్రక్రియను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అయితే ఎఫ్.ఎల్.సి ముగిసిన వెంటనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండమ్ పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తు.చ తప్పకుండా పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిణి కృష్ణవేణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్, సాత్విక్, సంతోష్, విజయేందర్, సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# కేంద్ర పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



టైప్స్ ఆఫ్ వార్త - బిక్కనూరు

భిక్కనూర్ మండల కేంద్రంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్ మరియు గ్యాస్ స్టవ్ తీసుకున్న లబ్ధిదారులను కలిసి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బిజెపి నాయకులు అన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన వారు బాల్యాల స్రవంతి అనరాశి రాజవ్వ ,పరుష మమత ,పెద్ద బచ్చుగారి రేణుక లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి భిక్కనూర్ మండల ఉపాధ్యక్షుడు అరిగే నర్సింలు బిజెపి భిక్కనూర్ ఓబిసి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్, బత్తుల కిరణ్, నవీన్, కర్నాల అజయ్, బల్యాల శ్యామ్, హర్షవర్ధన్, ప్రవీణ్, శివ, సురేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# ఎన్డిసిసి బోధన్ బ్రాంచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బోధన్ పట్టణ కేంద్రంలోని ఎన్డిసిసి బ్యాంకు ను ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేసిన నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఎన్డిసిసి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .బ్యాంకు ఖాతాదారుల కు మెరుగయిన సేవలను అందించాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్భంగా ఓ టి ఎస్ స్కీమ్ గురించి రుణ గ్రహీతలకు అవగాహన కల్పించాలని, ఎంత మొత్తం మాఫీ అవుతుందో వివరాలు తెలియజేయాలని బ్యాంక్ సిబ్బందికి సూచించారు. ఓ టి ఎస్ స్కీమ్ మార్చి నెల 31 వ తేదీతో ముగుస్తుంది, అందుకని రుణ గ్రహీతలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజక వర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ, రాష్ట్రపతి ముర్ముతో ఏకలవ్య గురుకుల పాఠశాల విద్యార్థులకు కలిసే అరుదైన అవకాశం

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పరీక్షలపై చర్చ, విహారయాత్రల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఆహ్వానం మేరకు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ ఈ ఎం ఆర్ ఎస్ సొసైటీ వారిచే తెలంగాణ రాష్ట్రం నుండి పదిమంది విద్యార్థినిలు ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయబడిన వారిలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ నుండి భారత రాజధాని ఢిల్లీకి వెళ్లడం జరిగింది. వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రధాని నరేంద్ర మోడీ తో విద్యార్థినిలు పరీక్ష పై చర్చలో పాల్గొనడం జరిగినది. ఈ అవకాశం దొరకడం ఎంతో సంతోషాన్నిచ్చిందని విద్యార్థులు తెలియజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ను కలిసి విందు చేయడం సువర్ణ అవకాశం గా విద్యార్థులు భావించారు. భారత విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, భారత గిరిజన శాఖ మంత్రి అర్జున్ ముండా ను కలవడం జరిగినది. రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతి విద్యార్థికి బహుమతులను అందుకునే భాగ్యాన్ని కలిగినందుకు విద్యార్థి తల్లిదండ్రులు ఎంతో ఆనందం వెలిబుచ్చారు.ప్రధానమంత్రి సంగ్రాలయం, నేషనల్ సైన్స్ సెంటర్," జూ" పార్క్ ను,ఇండియా గేట్, సందర్శించారు.ఇంత గొప్ప అవకాశాన్ని కలిగించిన ఇందిరా,మద్దాల్ మేడం హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గిరిజన విద్యార్థుల జాతీయ విద్యా సంస్థ డిప్యూటీ కమిషనర్ ఈ శరత్ నాయక్ ఐఏఎస్, తెలంగాణ రాష్ట్ర గిరిజన శాఖ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరీ డాక్టర్ ఈ నవీన్ కొలాన్ ఐఏ ఎస్ కు విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతున్న వారిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ బృందం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడటం, నిర్వహించటం అనే నమ్మదగిన సమాచారం మేరకు నిజామాబాద్ నగరంలోని భారతి రాణి కాలనీ లోని ఏ1, ఏ2 ఇంటికి వెళ్లి వారి ఫోన్ లను చెక్ చేసి ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నారని గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్ ఫోర్స్ ఏసిపి రాజశేఖర్ రాజు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ఫోన్ లు, రూ. 46, 700ల నగదు స్వాదినం చేసుకున్నామన్నారు. ఈ నిందితులు తెలంగాణ, మహారాష్ట్రలో బారీ ఎత్తున అమాయక ప్రజలను మోసగించి, ప్రేరేపించి, వారిని ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడేవిదంగా చేసి, అక్రమమగా, వారి వద్ద నుంచి డబ్బులను దోచుకుంటున్నారు. ఈ నిందితుల వద్ద నిజామాబాద్ పట్టణంలో దాదాపు 200 మంది అమాయక ప్రజలు మోసపోయి కష్టమర్లుగా ఉన్నారన్నారు. ఈ నిందితులు మహారాష్ట్ర, రాజస్తాన్ లో ఆన్ లైన్ బెట్టింగ్ నిర్వహకుల ద్వారా ఐడి లు ఇప్పించి తద్వారా బెట్టింగ్ చేయిస్తున్నారన్నారు. ఈ బెట్టింగ్ లో 95 శాతం మంది ప్రజలు డబ్బులు పోగొట్టుకున్నారన్నారు. పోలీస్ వారు నిందితుల సెల్ ఫోన్ ల నుంచి ఇంకా చాలా సమాచారం రాబట్టవలసి ఉందన్నారు. అదేవిదంగా నిందితులకు ఇతర రాష్ట్రాల బెట్టింగ్ నిర్వహకులతో ఉన్న సంబందాలు, ఆర్థికలావాదేవీలపై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారని తెలిపారు. గత కొంత కాలంగా దీనిపై నిర్దిష్ట సమాచారం నుంచి నిందితులను అదుపులోకి తీసుకొని ఈ కేసును చేదించిన టాస్క్ ఫోర్సు ఏసీపి రాజశేఖర్ రాజు, సిఐ లు అజయ్ బాబు, అంజయ్య, ఎస్సై అప్పారావు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది లస్మన్న, శంకర్, రాములు, అనిల్ కుమార్, సుధాకర్, ఆజమ్, గజేంధర్, నర్సయ్య లను పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ అభినందించారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో నిజామాబాద్ లో ఎటువంటి బెట్టింగ్ నిర్వహించినా తీవ్రమైన చర్యలు ఉంటాయని నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ శింగనవర్ హెచ్చరించారు.

# ఆట వస్తువులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె సోమవారం మండల పరిధిలోని నామవారం పాఠశాల కు క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్లు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ధన్ చెప్పారు స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు నామవరంలో గ్రామానికి చెందిన కీసర విజయపాల్ రెడ్డి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పదివేల రూపాయల విలువ చేసే ఆట వస్తువులను పంపిణీ చేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులు విజయపాల్ రెడ్డి నీ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆనంద్ కిషోర్ ,ఉపాధ్యాయులు డేవిడ్ సురేష్ కుమార్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

మంగళవారం,
13-02-2024

4

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా (రెవెన్యూ) ఎస్. కిరణ్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్ కు చేరుకుని బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ కు స్వాగతం పలికి, పరిచయం చేసుకున్నారు. నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన పి. యాదిరెడ్డిని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో ఎస్. కిరణ్ కుమార్ ను నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా ప్రభుత్వం ఇటీవలే పోస్టింగ్ కల్పించింది. ఈ మేరకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ సోమవారం ఇక్కడికి చేరుకుని బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు అదనపు కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి

**ధర్మ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ధర్మ సమాజ్ పార్టీ అధినాయకుడు డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ధర్మ స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని డీఎస్యూ విద్యార్థులు నిరసన తెలిపారు. భువనగిరి ఎస్సి హాస్టల్ లో వైష్ణవి, భవ్య, సూర్యాపేట గురుకుల కాలేజ్ లో దగ్గుపాటి వైష్ణవి, మాదాపూర్ నారాయణ ఐఐటి అకాడమీలో టీ. వినయ్ విద్యార్థుల ఆత్మహత్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల ఆత్మహత్యలకు కారకులైన అధికారులను శిక్షించాలని, విద్యార్థుల కుటుంబాలకు న్యాయం చేయాలని, ప్రతి కుటుంబానికి 50 లక్షల పరిహారం ప్రకటించి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నారాయణ, శ్రీ చైతన్య ప్రైవేట్ విద్యా సంస్థలను మూసివేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ జిల్లా ధర్మ స్టూడెంట్స్ యూనియన్ నాయకుల శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు జిల్లా కన్వీనర్ సాగర్, మండల నాయకులు నితిన్, ఉదయ్ వంశీ, కావ్య, అవంతిక, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విశ్వవిద్యాలయంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**యూనివర్సిటీ బంజారా సేవా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రిజిస్టర్ కు వినతి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ విశ్వవిద్యాలయంలో బంజారా దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజు జయంతిని తెలంగాణ విశ్వవిద్యాలయంలో అధికారికంగా నిర్వహించాలని కోరుతూ యూనివర్సిటీ రిజిస్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ కమిటీ నాయకుడు బానోత్ సాగర్ నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం యూనివర్సిటీలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి అధికారికంగా నిర్వహిస్తారని, ఈ సంవత్సరం కూడా నిర్వహించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా సేవా సమితి నాయకులు బానోత్ సాగర్ నాయక్, సంతోష్ రాథోడ్, బానోత్ లక్ష్మణ్, శ్రీకాంత్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ ఎస్సైకి సన్మానం




టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్

భిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యత స్వీక రించిన సీఐ సంపత్ ఎస్సై సాయి కుమార్ కు పెద్ద మల్లారెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు టెంట్ హౌస్ స్వామి, కాంగ్రెస్ నాయ కులు వడ్ల శ్రీనివాస్, పిల్లి సంతోష్, నట్ట లింగం,బాలు సీఐకి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# జిల్లాలో కిడ్నాప్ గ్యాంగ్‌లు ఏమీ లేవు

# ప్రజలు చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దు

**సోషల్ మీడియాలో వస్తున్న అపోహలు, దుష్ప్రచారాలు నమ్మొద్దు**

**అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**

**గ్రామ, కుల బహిష్కరణ చేసే అధికారం గ్రామ అభివృద్ధి కమిటీకి లేదు**

**లైసెన్స్ లేని నకిలీ ఏజెంట్లు చేతిలో ప్రజలు మోసపోవద్దు**

**విలేకరుల సమావేశంలో స్పష్టం చేసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

జిల్లాలో కిడ్నాప్ గ్యాంగ్ తిరుగుతుందని సోషల్ మీడియాలో వస్తున్న పుకార్లు, వదంతులు నమ్మవద్దని, చట్టాన్ని ఎవరు చేతుల్లోకి తీసుకొని అనుమానితులపై దాడి చేయరాదని, అలాంటి సంఘటనలు చోటు చేసుకున్న సందర్భంలో పోలీసులకు సమాచారం అందించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ సింగినవార్ అన్నారు. సోమవారం నగరంలోని కమాండ్ కంట్రోల్ కాన్ఫరెన్స్ హాల్ నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత రెండున్నర నెలలుగా మూడు చైల్డ్ మిస్సింగ్ కేసులు నమోదయాయని, ఆర్మూర్, వన్ టౌన్, నిజామాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో వేరువేరు సంఘటనలు జరగగా ట్రేస్ చేసి నేరస్తులను అరెస్టు చేశామన్నారు. ఈ మూడు కేసులలో నేరస్తులు ఎవ్వరు కూడా ఒకరికి ఒకరికి మధ్య సంబంధం లేని వారని, నిజామాబాద్ జిల్లాలో పిల్లలను ఎత్తుకెళ్లే (కిడ్నాప్)గ్యాంగ్ తిరుగుతుందని మూడు కిడ్నాపులు చేసింది ఒకే గ్యాంగ్ అని సోషల్ మీడియాలో భయభ్రాంతులకు గురి చేస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాలో కొన్ని గ్రామాలలో, పట్టణాలలో ఇప్పటివరకు ఇలాంటి 15 సంఘటనలు జరిగాయని, అనుమానితులపై అక్కడి వ్యక్తులు దాడి చేసి తీవ్ర గాయాలు చేయడం జరిగిందని, గాయాల పాలైన వారికి ట్రీట్మెంట్ అందించడం జరిగిందని, విచారణ జరుపగా వారు పక్క రాష్ట్రాలు, పక్క జిల్లాలకు సంబంధించిన అమాయకులని, వారు పని చేసుకోవడం కోసం వచ్చిన వారని తేలిందని అన్నారు. వారిని కొట్టి తీవ్రంగా గాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ప్రజలు అసత్య ప్రచారాలు నమ్మొద్దని, అనుమానితులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలి తప్ప ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని సూచించారు. ఈ 15 సంఘటనలో ఎక్కడా కూడా కిడ్నాప్ కోసం, నేరం కోసం వచ్చిన వారు కాదని, వారిపై నేర చరిత్ర లేదని, అక్కడ ఉన్న ప్రజలు మాత్రమే అనుమానించి వారిపై దాడి చేయడం జరిగిందని గుర్తించామని అన్నారు. ఈ 15 కేసులలో అనుమానితులపై ఎక్కడ కూడా క్రిమినల్ కేసులు లేవని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. సోమవారం నగరంలోని గాయత్రి నగర్ లో ఖానాపూర్ కు చెందిన బర్రెల కాపరి రాజు అనే వ్యక్తి పై అక్కడి ప్రజలు అనుమానంతో దాడి చేయడం జరిగిందని, ఆ వ్యక్తి అక్కడికక్కడే మరణించిన ఘటనలో దాడి చేసిన వ్యక్తులలో ఐదుగురిని గుర్తించామని, మిగతా వారిని గుర్తించి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో, గ్రామాల్లో ఉన్న వీడిసి లలో సివిల్ పంచాయతీలు, క్రిమినల్ పంచాయతీలు పరిష్కరిస్తూ ఒక వర్గం వారికి మాత్రమే మేలు చేసి చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని, గ్రామంలో సమస్యలు ఎదురైతే సంబంధిత పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని అన్నారు. గ్రామ బహిష్కరణ, కుల బహిష్కరణ లాంటిది చేసే అధికారం గ్రామాభివృద్ధి కమిటీలకు లేదని అన్నారు.జిల్లాలో గల్ఫ్ ఏజెంట్లకు కార్యాలయాలకు ఇల్లు అద్దెకు ఇచ్చేటప్పుడు వారికి లైసెన్స్ ఉందా లేదో చూసి ఇవ్వాలని అన్నారు. గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయి చాలామంది యువత ఇబ్బందులు పడుతున్నారని, గతంలో వందల్లో కేసులు నమోదయ్యాయని, 50 శాతం మందికి మాత్రమే లైసెన్సులు ఉన్నాయని అన్నారు. లైసెన్స్ లేని నకిలీ ఏజెంట్ల చేతిలో ప్రజలు మోసపోవద్దని అన్నారు. గల్ఫ్ లో ఉద్యోగాలు ఇప్పిస్తామని యువతను మోసం చేస్తూన్న నకిలీ ఏజెంట్ల పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.నార్కోటెక్స్ డ్రగ్స్ పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని, దినిపై ప్రభుత్వం ఫోకస్ చేస్తుందని అన్నారు. జిల్లాలోని ప్రజలు, యువత ఈ డ్రగ్స్ కు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ డ్రగ్స్ కు రోజు రోజకు వినియోదారులు ఎక్కువవుతున్నారని, ఈ డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు, అమ్ముతున్నట్లు తెలిస్తే సమాచారాన్ని పోలీసు వారికి అందించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో డి సి పి జయరాం, ప్రోబేషనరి ట్రైనీ ఐపిఎస్ బి. చైతన్య రెడ్డి పాల్గొన్నారు.

## కార్మిక సంఘాలు ఐక్యంగా సమ్మెను జయప్రదం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి లోని అన్ని కార్మిక సంఘాలు ఐక్యంగా ఫిబ్రవరి 16న నిర్వహించూ దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి నాగరాజు గోపాల్ పిలుపునిచ్చారు. సోమవారం ఏరియాలోని కేకే 5 గనిపై యూనియన్ ఆద్వర్యంలో ద్వార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజ్ గోపాల్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 16న బిఎంఎస్ మినహాయించి మిగిలిన సంఘాలైన సిఐటియు, ఏఐటీయూసి, ఐఎన్టియుసి, హెచ్ఎంఎస్ యూనియన్ లు కలిసి దేశవ్యాప్తంగా చేస్తున్న సమ్మెకు మద్దతుగా బొగ్గు రంగంలోనూ సమ్మె నోటీసు ఇచ్చినందున, సింగరేణిలో సైతం సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు యాజమాన్యం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల సమ్మె పెట్టాలంటూ మైకు వేయడం సరికాదని, సింగరేణి వ్యాప్తంగా లేబర్ కమిషనర్ ఇప్పటికీ గుర్తింపు పత్రం ఇవ్వనందున గుర్తింపు సంఘాల సభలకు అనుమతుంటుందని,మైక్ సెట్ వేయడం మానుకోవాలని, సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు సమ్మె ఎందుకు చేస్తున్నామో కార్మికులకు చెప్పడానికి అవకాశం ఉన్నదని, ఈ విషయాన్ని యాజమాన్యం తెలుసుకోవాలని సూచించారు. కోల్ ఇండియా, సింగరేణిలో సమ్మె కోసం సమ్మె నోటీసు ఇవ్వడానికి ముందుకు వచ్చిన సంఘాలు సింగరేణిలో మాత్రం కార్మికుల వద్దకు వచ్చి ప్రచారం చేయకుండా కొన్ని సంఘాలు ఏరియాలో తమ కార్యాలయాలలో మాత్రమే సమ్మె ప్రచారం చేస్తున్న తీరును కార్మికులు గమనించాలని కోరారు. కార్మిక వర్గం హక్కులను కాపాడాలన్న ప్రేమ ఏమాత్రం ఉన్న గెలిచిన సంఘాలు బాధ్యత తీసుకొని, కార్మిక వర్గానికి సమ్మె చేస్తున్న అంశాలపై కార్మికులకు, గనులపై సమావేశాలతో అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని పబ్లిక్, ప్రైవేట్ సెక్టార్లలో కేంద్ర ప్రభుత్వం విధానాలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారని కోల్ ఇండియాలో నడుస్తున్న గనులను వేలం పాటల్లో పెట్టినట్లు, సింగరేణిలోనూ వేలం వేసే అవకాశం ఉన్నదని, భవిష్యత్తులో సిఎంపిఎఫ్ రికవరి 12శాతం నుండి 10శాతానికి తగ్గించే అవకాశం ఉన్నదని, పని గంటలు పెంచేలా చట్టాలు మారుస్తున్నారని, చివరకు సమ్మె చేసే కొన్ని హక్కులను సైతం కాలరాసే విధంగా చట్టబద్ధతలేని




కోడ్ లను రూపొందిస్తున్నారని, తాజాగా కార్మికులకు ఆదాయపన్ను స్లాబులలో మార్పులు చేయకుండా కార్పొరేట్లకు తక్కువ టాక్స్ వేసేలా స్లాబులు మార్చిన కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కార్మిక వర్గం మొత్తం 16న జరిగే సమ్మెలో అన్ని జాతీయ సంఘాలతో పాటు ప్రాంతీయ సంఘామైన టిబిజికెఎస్ సైతం భాగస్వామ్యం అయ్యి, గనులపై ప్రచారం చేసి, సమ్మెతో కార్మిక వర్గం శక్తిని యాజమాన్యాలకు, ప్రభుత్వాలకు చూపెట్టాలని కార్మికులను కోరారు. అనంతరం గనిపై కరపత్రాలు పంచుతూ, కార్మికులను సమ్మె చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్, అసిస్టెంట్ కార్యదర్శి మహమ్మద్ అరిఫ్, ఆర్గనైజర్ భేతి భరత్ పాల్గొన్నారు.

## కోలిండియా మాదిరి పదోన్నతి పాలసీ అమలు చేయాలి

టైమ్స్ అఫ్ వార్త - మందమర్రి:

కోలిండియా మాదిరిగా సింగరేణిలో సైతం ఇంటర్నల్ అండర్ మేనేజర్ లకు, సంక్షేమ అధికారులకు పదోన్నతి పాలసీ అమలు చేయాలని మణుగూరు ఏరియా ఇంటర్నల్ అండర్ మేనేజర్లు, సంక్షేమ అధికారులు కోరారు. ఈ మేరకు సోమవారం సిఎంఓఏఐ సింగరేణి అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతిగౌడ్, మణుగూరు ఏరియా అధ్యక్షుడు కోడి కృష్ణమూర్తి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో అండర్ మేనేజర్లు, సంక్షేమ అధికారులు ఇంటర్నల్ పదోన్నతుల కోసం కొన్ని సంవత్సరాల నుండి యాజమాన్యానికి, అధికారుల సంఘానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని, ఇప్పుడైనా నూతనంగా ఎన్నికైనటువంటి అధికారుల సంఘమైన తమకు న్యాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అండర్ మేనేజర్లుగా సింగరేణిలోకి ఇంటర్నల్ గా వచ్చిన వారికి మూడు సంవత్సరాల తర్వాత ఇ-2 నుండి ఇ-3 కి పదోన్నతి ఇస్తున్నారు కానీ కోలిండియాలో మాత్రం జనవరి 1,2007 లోనే కోలిండియాలోని ఇంటర్నల్ అండర్ మేనేజర్లు, సంక్షేమ అధికారులుగా వచ్చినవారికి సంవత్సరం పూర్తి కాగానే ఇ-2 నుండి ఇ-3 పదోన్నతి ఇస్తున్నారని తెలిపారు. కోల్ ఇండియా మాదిరిగానే సింగరేణిలో సైతం ఇ-2 నుండి సంవత్సరం పూర్తి కాగానే ఇ-3 పదోన్నతి ఇవ్వాలని కోరారు. ఎక్స్ టర్నల్ అండర్ మేనేజర్లతో సమానంగా పనిచేస్తున్నప్పటికి పదోన్నతుల విషయంలో పట్టించుకోవడంలేదన్నారు. ఈ సందర్భంగా సింగరేణి సిఎంఓఏఐ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ సమస్యపై సానుకూలంగా స్పందిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా అధికారుల సంఘం ఉపాధ్యక్షుడు గునిగంటి కళ్యాణ్ రామ్, ప్రధాన కార్యదర్శి ధవళూరి శ్రీనివాసరావు, సంక్షేమ అధికారులు మహమ్మద్ మదర్ సాహెబ్, అండర్ మేనేజర్లు వేముల ప్రకాష్, దేరంగుల ఓంకార్, రచ్చబత్తుల దీక్షిత్, పర్శిక కొండయ్య, జయప్రసాద్ పాసి, పొన్నగంటి భరత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
13-02-2024


# ప్రత్యర్థికి డిపాజిట్లు గల్లంతు

**మూవీ, టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ ఎన్నికల్లో విజయకేతనం ఎగరవేసిన బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్**

**శ్రీనివాస్ రాథోడ్ కు పలువురు అభినందనలు**



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ ఎన్నికల్లో పృథ్వీ రాజ్ ప్యానల్ లో వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన బోనకల్ వాసి శ్రీనివాస్ రాథోడ్ ప్రత్యర్థిపై 244 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రత్యర్థికి డిపాజిట్లు కూడా రాకపోవడంతో రాథోడ్‌ను పలువురు సినీ ప్రముఖులు అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రాథోడ్ మాట్లాడుతూ... తెలంగాణ మూవీ టీవీ డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ 2012లో స్థాపించబడిందని అప్పటినుండి యూనియన్‌కు తనకు చేతనేనంత సేవ చేసుకుంటున్నారని గతంలో ఈసీ మెంబర్గా మరియు వైస్ ప్రెసిడెంట్‌గా యూనియన్ కు సేవలందించాలని, సేవలను గుర్తించిన యూనియన్ సభ్యులు ఇంత భారీ మెజార్టీ ఇవ్వడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. 1200 మంది సభ్యులు ఉన్న యూనియన్ లో 757 ఓట్లు ఉన్నాయని అందులో ఈ ఎన్నికల్లో 513 ఓట్లు పోలైనయని పోలైన వాటిలో 343 ఓట్లు సాధించి ఘన విజయం సాధించడం జరిగిందని రాథోడ్ తెలిపారు. యూనియన్ ప్రెసిడెంట్ గా ఎ.రాజశేఖర్ (శుభోదయం సుబ్బారావు) గెలుపొందారన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ.... 21 సభ్యులు పోటీ చేయగా 20 మంది గెలుపొందారని ప్రత్యర్థి ప్యానల్ ఎన్ని కుట్రలు పన్ని అవినీతి ఆరోపణలు చేసిన యూనియన్ సభ్యులు మాత్రం మా ప్యానల్ కు బ్రహ్మరథం పట్టారని యూనియన్ అభివృద్ధి కొరకు రాబోయే రోజుల్లో ప్రణాళిక చేస్తామని అన్నారు. యూనియన్ కు రాథోడ్ చేసిన సేవల వల్లే భారీ మెజార్టీ లభించిందని పృథ్వీరాజ్ తెలిపారు. శ్రీనివాస్ రాథోడ్ గెలుపును కోరుతూ బోనకల్ గ్రామం నుండి మాజీ జడ్పిటిసి బానోతు కొండ, మాజీ ఎంపీపీ చిట్టి మోదు నాగేశ్వరరావు, కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్, మన్నెపూడి మదన్, బోనకల్ ఎస్సీ కాలనీ వాసులు పవన్, ఈశ్వర్, శ్రీను, బాబు, శ్రీనివాస్ రాథోడ్, నీ అభినందించారు.

## డీఆర్డీఏ ఏ.పీ.డీ సంజీవ్ కుమార్ మృతి పట్ల సంతాపం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ జాదవ్ సంజీవ్ కుమార్ ఈ నెల 9న అకాల మరణం చెందడం పట్ల జిల్లా అధికార యంత్రాంగం సంతాపం వ్యక్తం చేసింది. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఏ.పీ.డీ సంజీవ్ కుమార్ చిత్రపటానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్, ఏ.ఓ రమణ, డీపీఓ జయసుధ, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సంజీవ్ కుమార్ అందించిన సేవలను కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

## ప్రజావాణికి 78 ఫిర్యాదులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 78 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ చిత్రామిశ్రా, డీఆర్డీఓ చందర్, డీపీఓ జయసుధలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా సంకట విమోచన గణపతి ఆలయ వార్షికోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ లో గల సంకట విమోచన గణపతి ఆలయం 6వ వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం వేకువ జాము నుండి పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణాల నడుమ అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల కొరకు ఆలయ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్ రావు, యాదవ్ రావు, రమేష్, ఏశాల సూరి, ఆలయ కమిటీ ప్రతినిధులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా మార్కండేయ జయంతి వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని శంకర్ నగర్ కాలనీలో సోమవారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ రామాలయంలో మార్కండేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి సంఘం అధ్యక్షులు రాములు మాట్లాడుతూ పద్మ శాలీలు ఐక్యత కోసం మార్కండేయుని సేవలు ఆమోఘమన్నారు. పద్మ శాలీలంతా ఐక్యమత్యంతో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కంతి స్వామి,కిషన్,శివకుమార్ ,వెంకటరమణ, నాగభూషణం,లక్ష్మణ్, జనార్ధన్ , గంగామణి ,తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలపై కలెక్టరేట్ ముందు ఏఐటీయూసీ ధర్నా




టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఏఐటీయూసీ మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిజాంబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులకు గత అక్టోబర్ నెలలో రావలసిన సరెండర్ లీవ్ డబ్బులు నేటికీ ప్రభుత్వం చెల్లించలేదని, బకాయిలో ఉన్న పిఆర్సి ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని, బకాయిలో ఉన్న డి ఏ ఏరియర్స్ డబ్బులు చెల్లించాలని,పదవీ విరమణ పొందిన కార్మికులకు రావలసిన గ్రాడ్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరగా చెల్లించాలని డిమాండ్ చేశారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డిటిఓ తో, ఫైనాన్స్ డిపార్ట్మెంట్ తో మాట్లాడి త్వరగా ఇప్పించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పి. నర్సింగరావు, నాయకులు నరసమ్మ,చిన్నుబాయి,రాజేందర్,బిక్షపతి,సాయిలు,గంగారాం,కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశం మహెూత్సవంలో పాల్గొన్న ఎన్ డి సి సి బి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండల కేంద్రంలో బీర్కూర్ మాజీ ఉప సర్పంచ్ నాందేవ్ నూతన గృహప్రవేశ మహెూత్సవానికి సోమవారం హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి .అనంతరం బీర్కూర్ తాండా ఇస్లవత్ కవిత - సంతోష్ ల కుమార్తె లహరి వివాహానికి హాజరై నూతన వధూవరులు లహరి - రమేష్ లకు శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి.ఈశుభకార్యాలలో బాన్సువాడ నియోజకవర్గం నాయకులు, ప్రజాప్రతినిదులు ఛైర్మెన్ వెంట ఉన్నారు.

## బిఎల్టియు నుంచి సిఐటియులో చేరిన బీడీ ప్యాకర్స్ దేశాయి కార్మికులు,

**తెలంగాణ బీడీ, సిగార్ వర్కర్స్ యూనియన్**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ సమక్షంలో చేరిక**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నందిపేట్ మండలం దేశాయి బీడీ ప్యాకర్స్ కార్మికులు బి ఎల్ టి యు నుంచి సిఐటియులోకి చేరినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ తెలిపారు.ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా లో బీడీ పరిశ్రమలో పనిచేయు కార్మికుల సమస్యలపై తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాజీలేని పోరాటం చేయడం ద్వారా బీడీ ప్యాకర్స్ యూనియన్ పోరాటాలకు ఆకర్షించి సీఐటీయూలో చేరడం జరిగిందన్నారు. బీడీ యజమాన్యం నుంచి ఎలాంటి సమస్యలు వచ్చినా కార్మికుల పక్షంలో ఉండి పోరాడే సంఘం కేవలం సిఐటియు అని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలు కార్మికుల సమస్యలపై సిఐటియు రాజీలేని పోరాటాలను నిర్వహిస్తుందన్నారు. ఇందులో భాగంగా ఈనెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో బీడీ పరిశ్రమలో పనిచేసే కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అయితే సిఐటియులో చేరిన వారిలో సయ్యద్ పాష, ఏ. సాగర్, దత్తాత్రి, సిహెచ్ గోవర్ధన్, డి. ప్రసాద్, టి. గంగా సాయిలు, డి. నవీన్, రుక్మన్న, వి. సాయిలు, బి. భూమయ్య, నరసయ్య ఉన్నారు.

## మెరుగైన పనితీరుతో లక్ష్యాన్ని చేరుకోవడం సులువు




టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:

సింగరేణి ఉద్యోగులందరూ నిబద్ధతతో తమకు కేటాయించిన పనులను చేయడం తోపాటు తమ పని తీరును మెరుగుపరచడం వలన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడం సులువుతుందని మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ కన్వీనర్,ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్,కన్వీనర్ ఏరియా ఎస్ఓటు జిఎం ఏ రాజేశ్వర్ రెడ్డి లు తెలిపారు. సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలలో భాగంగా సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని అన్ని విభాగాల సిబ్బంది,సివిల్ విభాగం,ఎంవిటిసి ఉద్యోగులందరికి మల్టీ డిపార్ట్మెంట్ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను,సాధించిన విషయాలను, భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులలో యంత్రాల వినియోగం, సింగరేణి అమలు చేస్తున్న సంక్షేమం, ఫైనాన్స్ తదితర విషయాలను కార్మికులకు విపులంగా వివరించారు. అదేవిధంగా కంపెనీ భవిష్యత్ ప్రణాళికలు, కంపెనీకి ముందున్న సవాళ్లు, కంపెనీ లక్ష్యాలు, సాధించాల్సిన పనులను సైతం చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణి ఉద్యోగులందరు కంపెనీ సూచించిన సలహాలు సూచనలు పాటించడం వల్ల సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి బ్రాంచ్ కార్యదర్శి ఏ ఆంజనేయులు, సిఎంఓఏఐ ఏరియా జాయింట్ కార్యదర్శి రవి, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఐఈడి డిజిఎం పి రాజన్న, సివిల్ డిజిఎం శ్రీనివాసులు, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎంవిటిసి మేనేజర్ శంకర్, అటవీశాఖ అధికారి రమణారెడ్డి, డివైపిఎం మైత్రేయ బంధు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అప్రెంటిస్ షిప్ మేళాలో 45 మంది ఎంపిక

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-




పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సోమవారం ప్రధానమంత్రి జాతీయ అప్రెంటిస్ షిప్ మేళాను నిర్వహించగా అందులో 45 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జి దైవానంద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ మేళాకు వివిధ ట్రేడ్ లలో ఐటిఐ ఉత్తీర్ణులైన సుమారు 89 మంది అభ్యర్థులు హాజరయ్యారని, వీరికి హైదరాబాద్ కు చెందిన ప్రీమియర్ సోలార్ కంపెనీ, కరీంనగర్ చెందిన ఆదర్శ ఆటోమోటివ్స్ లిమిటెడ్ కంపెనీ లు హాజరై, ఇంటర్వ్యూలు నిర్వహించగా, సుమారు అన్ని ట్రేడ్ ల నుండి 45 మంది అభ్యర్థులు ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐటిఐ ట్రేనింగ్ అధికారి ఎన్ సునీల్, శ్రీరాంపూర్ ట్రైనింగ్ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఐటిఐ సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు సాయి తేజ, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపతి రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపిన కరుణాకర్ రెడ్డి

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి రెడ్డి ఐక్యవేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా హైదరాబాదులోని ఎమ్మెల్యే భూపతి రెడ్డి నివాస గృహంలో కరుణా కర్ రెడ్డి మర్యాద పూర్వ కంగా కలిశారు. ఇందులో భాగంగా శాలువాతో సత్కరించి ఫ్లవర్ బొకే అందజేసి పుట్టినరోజు శుభా కాంక్షలు తెలిపారు. ఇలాంటి మరెన్నో పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించు కోవడంతో పాటు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల ఆదర అభిమానులతో రాజకీయంగా మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ప్రజాసేవలో ముందు వరుసలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

TIMES OF VARTHA (13-02-24)fff_times of varha main (13-2).qxd 2/13/2024 5:47 AM Page 6



## ప్రతినిత్యం యోగా, యజ్ఞం చేయాలి యజ్ఞ దేవ్ మహారాజ్




టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

తన గురించి ఆలోచించకుండా పరుల గురించి ఆలోచించే తత్వం పంచ భూతాల ద్వారా, ఈ కాలానికి మనం నేర్చుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బిచ్కుంద స్కాలర్ స్కూల్లో దయానంద సరస్వతి 200 జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో రాందేవ్ బాబా శిష్యుడు యజ్ఞ దేవ్ మహారాజు అన్నారు. పంచభూతాల ద్వారా మనం కూడా ఇవ్వడం నేర్చుకోవాలని ఆయన కోరారు .నిత్య యజ్ఞం ద్వారా పర్యావరణానికి హాని కలగదని ,అలాగే నిత్యం యోగా చేస్తే శరీరం దృఢంగా ఉంటుందని అందరి ఇండ్లలో ప్రతిరోజు యజ్ఞం ,యోగ నిత్యం జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పర్యావరణాన్ని పరిరక్షించవలసిన అవసరం అత్యంత ఆవశకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్కాలర్ ప్రధాన ఉపాధ్యాయులు సత్యవీర్, ఉపాధ్యాయ బృందం, రిటైర్డ్ డి ఈ రవికుమార్, తెలంగాణ యజ్ఞ ప్రబారి ప్రొఫెసర్ కిశోర్ ,యోగా శిక్షకులు ప్రతిభ ,డాక్టర్ నరసింహులు ,రచ్చ శివ కాంత్ ,పతాంజలి యోగి తదితరులు పాల్గొన్నారు.

## సత్తి సతీష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి


టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి స్నేహితుడు సత్తి సతీష్ రెడ్డి తండ్రి సత్తి వెంకట్ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా బోధన్ పట్టణ కేంద్రం లోని సతీష్ రెడ్డి ఇంటికి వెళ్ళి వారి తండ్రి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీ భాస్కర్ రెడ్డి వెంట బాన్సు వాడ మండల నాయకులు, ప్రజా ప్రతి నిదులు, తదితరులు, ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామంలో సోమవారం, కాంగ్రెస్ పార్టీ సొసైటీ డైరెక్టర్ రాణి - చిన్న దంపతులు చిన్న కుమారుడు తిరుపతి నాయక్, నాగేంద్ర, ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను,గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చేబ్రోలు వెంకటేశ్వర్లు, గణపరపు వెంకటేశ్వర్లు, ఆవునూరి సత్యనారాయణ, సిపిఎం మండల పార్టీ రైతు సంఘం నాయకులు జోనబోయిన గురవయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే నాగుల్ మీరా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సీఎంపిఎఫ్ కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలి

### బిఎంఎస్ నేత కొత్త కాపు లక్ష్మారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి:




బొగ్గు గని కార్మికుల భవిష్య నిధి (సీఎంపిఎఫ్) కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించాలని బిఎంఎస్ బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, సిఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యుడు కొత్త కాపు లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సంఘ్ (బిఎంఎస్) ఆధ్వర్యంలో జార్ండ్ రాష్ట్రం రాంచీ లోని సీఎంపీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం మహా ధర్న నిర్వహించగా,వివరాలను సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ యూనియన్ (బిఎంఎస్) అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య ఫోన్ ద్వారా తెలిపారు. ధర్నా సందర్భంగా బిఎంఎస్ నేత కొత్తకాపు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,సిఎంపిఎఫ్ లో జరిగిన 900 కోట్ల రూపాయల కుంభకోణంపై సిబిఐ విచారణ జరిపించి,బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిఎంఎస్ బొగ్గు గని కార్మికుల భవిష్యనిధిని భద్రంగా ఉంచడం కొరకు నిరంతరం పోరాటం చేస్తుందని, పరిశ్రమలలో భవిష్యనిధిని, దేశంలో ప్రతి కార్మికునికి భరోసాగా ఉండే భవిష్య నిధిపై కుంభకోణాలకు పాల్పడిన అధికారుల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని తెలిపారు.

# నగల బ్యాగును అప్పగించిన పోలీసులకు రాచకొండ సిపి అభినందన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

బాధితుడు పోగొట్టుకున్న నగలు పట్టు చీరలు గల బ్యాగును తక్కువ వ్యవధిలో గుర్తించి తిరిగి అతనికి అప్పగించిన బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని రాచకొండ సిపి జి.సుధీర్ బాబు అభినందించారు.వివరాల్లోకి వెళితే నగరంలోని పంజాగుట్ట ప్రాంతానికి చెందిన సతీష్ అనే వ్యక్తి తన సోదరి వివాహం కోసం మూడున్నర తులాల బంగారు నగలు, 50 వేల రూపాయల విలువైన పట్టు చీరలను ఒక బ్యాగులో వేసుకొని పంజాగుట్ట నుండి బాలాపూర్ లోని కళ్యాణ వేదిక బాల గార్డెన్ కు చేరుకునేందుకు రాపిడ్ కారు బుక్ చేసుకుని రావడం జరిగింది.పెళ్లి హడావుడిలో కారు దిగే క్రమంలో నగలు పట్టు చీరలు ఉన్న బ్యాగును క్యాబ్ లోనే మరిచిపోయి దిగి పోయాడు.క్యాబ్ వెళ్లిపోయిన తర్వాత సతీష్ కు అసలు విషయం గుర్తుకు వచ్చి ఏమి చేయాలో పాలు పోక సమీపంలో గల శివాజీ చౌక్ వద్ద పెట్రోలింగ్ మొబైల్ విధుల్లో ఉన్న హెచ్.సి.సురేందర్,హెచ్.జి.రవీందర్‌లకు తాను బ్యాగు మర్చిపోయిన విషయాన్ని తెలియజేశారు.ఈ విషయాన్ని వారు వెంటనే బాలాపూర్ ఇన్స్పెక్టర్ కు సమాచారం అందించడంతో వెంటనే స్పందించిన ఇన్స్పెక్టర్ పెట్రోల్ మొబైల్ సిబ్బందిని బ్లూ కోల్ట్ అయిన పిసి రవీందర్, హెచ్.జి. ప్రవీణ్ లను వెంటనే అలర్ట్ చేయడం జరిగింది.దీంతో రంగంలోకి దిగిన సిబ్బంది క్యాబ్‌లో మర్చిపోయిన బ్యాగును క్యాబ్ డ్రైవర్ నుండి స్వాధీనం చేసుకుని బాధితునికి అంద జేయడం జరిగింది. బాధితుని ఫిర్యాదుకు తక్షణమే స్పందించి స్వాధీనం చేసు కుని తక్కువ



వ్యవధిలో కేసును పరిష్కరించిన బాలాపూర్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, సిబ్బంది సురేంద్ర కుమార్, రవీందర్, హెూంగార్డులు రవీందర్,ప్రవీణ్ లను రాచకొండ సి.పి. జి.సుధీర్ బాబు అభినందించి రివార్డు అందజేయడం జరిగింది.

## భారత్ వికసిత సంకల్ప్ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం

### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడమే నరేంద్ర మోదీ ధ్యేయం

### శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:



భారత్ వికసిత సంకల్ప్ యాత్ర ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వారికి అక్కడనే లబ్ధిచేకూర్చుట ధ్యేయంగా లింగంపల్లి డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతదేశం అభివృద్ధి పథంలో నడిపించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పడినప్పటినుండి ఇప్పటివరకు ఎన్నో సంక్షేమ పథకాలతో పేద ,మధ్యతరగతి వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నారనీ అన్నారు, మహిళల కోసం ఉజ్వల యోజన, పీఎం స్వనిధి, పేద ప్రజల ఆరోగ్యం కోసం పీఎం సురక్ష బీమా, ఆయుష్మాన్ భారత్ , చిరు వ్యాపారుల కోసం ముద్ర లోన్, చేతి వృత్తులు వారికోసం విశ్వకర్మ యోజన, ఆధార్ అప్డేట్స్ వంటి అనేక కేంద్ర పథకాలు అందరికీ అందాలనే సదుద్దేశంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి అర్హత ఉన్నవారికి లబ్ధి చేకూరేలా చేయడం ఎంతో మందికి ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని కాలనీలు, బస్తిలలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్ రాము , డివిజన్ అధ్యక్షులు రాజు శెట్టి, రమేష్ , నరసింహ , శ్రీను , అజయ్ , విజయలక్ష్మి , శ్యామ్, అఖిల్, ఆంజనేయులు, మీన, జ్యోతి, సుజాత ,సుస్మిత,రాజేష్, స్వాతి, స్థానిక కాలనీ వాసులు, ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న సుంకరి రమేష్




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బహుజన సాహితి అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ వాస్తవ్యుడు, సింగరేణి ఎస్ అండ్ పిసి సీనియర్ ఇన్స్పెక్టర్ సుంకరి రమేష్ కు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందజేశారు. తిరుపతిలో అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా రమేష్ కు అవార్డును అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. రమేష్ కు జాతీయ స్థాయి అవార్డు లభించడం పట్ల రమేష్ కుటుంబీకులు, బంధుమిత్రులు, సన్నిహితులు, ఆనందం వ్యక్తం చేస్తూ, రమేష్ కు అభినందనలు తెలియజేశారు.

## మార్కండేయ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు



టైమ్స్ ఆఫ్ వార్త -బిచ్కుంద

బిచ్కుంద మార్కండేయ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి మరియు 12వ తరగతిలో అత్యధిక మార్కులు సంపాదించిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలని అందించారు.10 వ తరగతి లో రచ్చ శ్రీ వేద శృతిక, జి భారత్, షేర్ల మమత, బుర్రి కిరణ్, అంగర్గే ప్రవళిక, ఇంటర్మీడియట్ లో రచ్చ యశస్వి, చిన్నం సాయి కార్తీక్, దండి శ్రీ చరణ్, మోత్కూర్ గణేష్, గుద్బర్ల సాయి సుమేశ్ లకు మాజీ శాసనసభ్యులు హనుమంతు సిందే, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జున అప్ప, కమల్ కిషోర్ చేతుల మీదుగా పురస్కారాలని అందించారు .ఈ కార్యక్రమంలో మార్కండేయ ఉద్యోగ సంఘ సభ్యులు, పద్మశాలి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సిఐ కి సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూరు

భిక్కనూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ సంపత్‌కు రామేశ్వర్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి సిఐ కి మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు..

## చేవెళ్లలో 64 కేజీల గంజాయి పట్టివేత



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

చేవెళ్ల మండల కేంద్రంలోని శంకర్ పల్లి చౌరస్తాలో 16 లక్షలు విలువచేసే 64 కేజీల గంజాయిని తరలిస్తున్న నలుగురిని చేవెళ్ల పోలీసులు పట్టుకున్నారు.ఒడిశా నుంచి తెలంగాణ మీదగా మహా రాష్ట్రకు తరలిస్తుండగా మార్గం మధ్యలో చేవెళ్లలో ఎస్ఓటీ పోలీసులతో కలిసి చేవెళ్ల పోలీసులు పక్కా సమాచారంతో పట్టుకున్నారు. సీఐ లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్ర రాష్ట్రానికి చెందిన చిత్ర కౌలాస్ మోహితి(35),నౌనాథ్ గణపత్ చౌహాన్(70), మాధన్ బాలసాహెబ్ బయస్ (38),రాజేష్ సుభాష్ మోహితే (15) నలుగురిని అక్రమ మార్గంలో గంజాయి తరలిస్తుండగా 16లక్షలు విలువ చేసే 64 కేజీల గంజాయి ప్యాకెట్ లను స్వాధీనం చేసుకొని నలుగురిని అదుపులోకి తీసుకున్నారు.ముగ్గురు పరారీలో ఉన్నట్లు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై వీరబ్రహ్మం,సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ అవార్డు పొందిన ఎంపీడీవో కి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త - శంకర్‌పల్లి:

శంకర్‌పల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో డి వార్మింగ్ కార్యక్రమం ఎండిఓ వెంకయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లోని విద్యార్థులకు డి వార్మింగ్ మందుల గురించి డా. రేవతి వివరణ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల విద్యాధికారి సయ్యద్ అక్బర్, మహాలింగాపురం ప్రధానోపాధ్యాయులు నరహరి, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండలంలో ఉన్న వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం మండల అభివృద్ధి అధికారి వెంకయ్య గౌడ్ కి 26 జనవరి న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ జిల్లా అవార్డు ను అందుకొన్నారు. మండల పరిధిలోని ఉపాధ్యాయులు ఎండిఓ ను సన్మానం చేశారు. కార్యక్రమంలో మహారాజ్ పేట్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాహేర్ అలీ, కొత్తపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు, జన్వాడ ప్రాథమిక పాఠశాల ఇన్చార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు దేవేందర్ రెడ్డి, బుల్కాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనజా రెడ్డి, ప్రాథమికోన్నత పాఠశాల మోకిల ప్రధానోపాధ్యాయులు పద్మజ, ఎంపీ యుపిఎస్ ఉర్దూ మీడియం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నౌషిన్ సుల్తానా, కొండకల్ తాండ ఉపాధ్యాయులు మరుపల్లి అశోక్, బాలమణి, ప్రణీత, విజయలత, రాజేశ్వరి, ఆరిఫ్ పాషా, రమేష్, జంగయ్య పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
13-02-2024



## ముఖ్యమంత్రి సహాయనిధి అక్షరాల 1,25,000

వి. జగదీశ్వర్ గౌడ్ చేతులమీదుగా అందజేత,



శేరిలింగంపల్లి ఫిబ్రవరి 12, (టైమ్స్ ఆఫ్ వార్త ప్రతినిధి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్పల్లి డివిజన్ లోని పాపిరెడ్డి నగర్ నివాసి గుజ్జాల శ్రీనివాస్ రెడ్డి తండ్రి రాంరెడ్డి, ప్రమాదవశత్తు తన కుడి కాలు తొలగించాల్సి వచ్చింది, తనకు అబోణి ఏమినేషన్ శస్త్ర చికిత్స ద్వారా కృత్రిమ కాలును అమర్చాలని నిమ్స్ వైద్యులు తెలిపారు,ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రూ 125000/- (అక్షరాల లక్ష ఇరువై అయిదు వేల రూపాయలు) మంజూరు అయినవి అట్టి ఎల్ఓసి నీ భాగ్యనగర్ లోని కార్యాలయం లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తో కలిసి ఎల్ఓసి నీ అందించిన గొట్టిముక్కల వెంకటేశ్వర రావు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు శివ, వనం ఆంజనేయులు, ఎల్లారెడ్డి, సులోచన, అశోక్ చారి, శ్యాంసుందర్ రావు పాల్గొన్నారు.

## హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:




అన్ని దానాలలో కెల్లా అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్న వ్యక్తి కడుపు నింపితే ఆ ఆత్మ సంతృప్తి మాటల్లో వర్ణించలేనిదని హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, అధ్యక్షురాలు కాకుమాను జ్యోతి అన్నారు.సికింద్రాబాద్ లోని గాంధీ ఆసుపత్రిలో సుమారు 250 మంది రోగులకు వారికి సాయం గా వచ్చిన బంధువులకు హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కడారి అన్నపూర్ణ యాదవ్ తో కలిసి కాకుమాను జ్యోతి చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,తమ కార్యక్రమాల ద్వారా నిరుపేదలకు మేలు జరగాలన్నదే తమ ఏకైక లక్ష్యం అన్నారు.గాంధీ ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చి చికిత్స పొందుతున్న నిరుపేదలైన రోగులకు ఒక్కపూటైనా వారి కడుపు నింపాలనే లక్ష్యంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హేల్ టాటా మణి చారిటబుల్ ట్రస్ట్ మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలపై పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు ప్రత్యక్ష అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న వేళ అసెంబ్లీ సమావేశాల పై క్షేత్రస్థాయిలో కనీస అవగాహన కల్పించేందుకు రాజనీతి శాస్త్ర విభాగం విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం ఫీల్డ్ విజిట్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే. జ్యోత్స్న ప్రభ ఆదేశాల మేరకు రాజనీతి శాస్త్ర విభాగం తరఫున తెలంగాణ శాసనసభ అసెంబ్లీ సమావేశాలకు హెచ్.ఓ.డి హోదాలో డాక్టర్ జహీదాబేగం, లెక్చరర్ గా డాక్టర్ ఏలేందర్ ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశాల తీరును విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యక్షంగా వీక్షించే అవకాశాన్ని వారికి కల్పించారు.ఈ సందర్భంగా అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల. ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లను సాగునీటిపై జరుగుతున్న అంశాలను,అధికార ప్రతిపక్ష పార్టీల మధ్య జరిగే చర్చలను అసెంబ్లీ సమావేశాల తీరును ఇతర వివరాలను వారిని అడిగి తెలుసుకోవడం జరిగింది.తెలంగాణ అసెంబ్లీ సమావేశాల కార్యక్రమాన్ని పొలిటికల్ సైన్స్ విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించడంతో వారికి రాజకీయాలపై కనీస అవగాహన ఏర్పడింది.




# మిషన్ భగీరథలో విద్యుత్ చౌర్యం...

### ఉచిత విద్యుత్ ను వాడుకొంటున్న భగీరథ అధికారులు..

### తమ దృష్టికి రాలేదంటున్న విద్యుత్ అధికారులు....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





తమ కళ్ల ముందే విద్యుత్ దొంగతనం జరుగుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్తు అధికారులు కంచే చేటను మేసే విధంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు..తమను ప్రశ్నించేవారు లేరన్న ధీమాతో మిషన్ భగీరథ అధికారులు అంది వచ్చిన ప్రతి అవకాశాన్ని సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ అక్రమాలను కప్పి పుచ్చేందుకు గ్రామపంచాయతీలపై విద్యుత్ భారం వేస్తూ సొమ్ము చేసుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం మారడంతో తమ అవినీతి అక్రమాలు కప్పిపుచ్చేందుకు అధికారులు దిద్దుబాటు చర్యలకు దిగుతున్నారు. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టింది.ఇంటింటికి స్వచ్ఛమైన నీటిని అందించాలన్న సంకల్పంతో మెఘా కంపెనీకి మిషన్ భగీరథ పథకం పనులు అప్పగించింది ప్రభుత్వం అధికారులు గ్రామాలకు స్వచ్ఛమైన నీటి సరఫరా పక్కనపెట్టి తమ జేబులు నింపుకోవడమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. గత సంవత్సరం నుంచి అధికారులు తమ అవినీతి అక్రమాలను నిరాటంకంగా కొనసాగిస్తూ వస్తున్నారు. ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల్లో మిషన్ భగీరథ పథకం అమల్లో సంబంధిత అధికారుల లీలలు ఒకటొకటిగా బయటపడుతున్నాయి. నవిపేట్ మండల కేంద్రం శివారులోభగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్ల బిపిటిలు నిరుపయోగంగా మారిన కథనం బయటపడగా ఇప్పుడు నీటి సప్లై కోసం భగీరథ అధికారులు ఏకంగా విద్యుత్ చౌర్యం చేస్తున్న విషయం వెలుగులోకి వచ్చింది. సింగూరు ప్రాజెక్టు నుండి సరఫరా నీటిని గ్రామాలకు ప్రతినిత్యం సరఫరా చేయాల్సి ఉంది. ఎడపల్లి మండలంలోని ఠానాకలాన్ అలాగే నెహ్రూనగర్ గ్రామాలకు మిషన్ భగీరథ నీటి సరఫరా కావాల్సి ఉంది గ్రావిటీ లేకోవడంతో నీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి.ఈసమస్యను పరిష్కరించేందుకు అధికారులు కుర్నాపల్లి గ్రామ శివారులోని అబ్బయ్య దర్గావద్ద గ్రౌండ్ లెవెల్ లో ఐరన్ సంపు ఏర్పాటు చేశారు. సంపులో మోటార్లు పెట్టి ఠానాకలాన్ కు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. మోటార్ పంప్ నిర్వహణకు విద్యుత్ కనెక్షన్ తీసుకొని మీటర్ ఏర్పాటు చేయాలిసిన అధికారులు పట్టించుకోకపోవడం లేదు.ఎవరికి అనుమానం రాకుండా పక్కనే ఉన్న ఓ రైతు పొలంలో ఉచిత విద్యుత్తును వినియోగించుకుని నీటి సరఫరా చేయడం విశేషం రైతుకు అనుమానం రాకుండా విద్యుత్ బిల్లులో కొంత మొత్తం ఇచ్చి మిగిలిన మొత్తాన్ని బిల్లులు పెట్టుకొని స్వాహా చేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వీటిపైపూర్తిస్థాయిలో విచారణ జరిపితే మరిన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం గొల్ల కురుమలను ఆదుకోవాలి

### చెవిటి వెంకన్న యాదవ్ కు వినతి పత్రం అందజేసిన

### రెండవ విడత గొర్రెల లబ్ధిదారులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



గత కేసీఆర్ ప్రభుత్వం రెండో విడత గొర్రెల పంపిణీలో భాగంగా డీడీలు కట్టించుకోని గొర్రెలను పంపిణీ చేయకుండా మోసం చేసిందని, తద్వారా మూడు రూపాయల వడ్డీకి అప్పులు తెచ్చి డీడీలు కట్టామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఇప్పుడున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని ఈటూరు యాదవ సంఘం కులస్తులు సూర్యపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ కు మొరపెట్టుకున్నారు. రెండవ విడత గొర్రెల లబ్ధిదారులు సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజి సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ పథకంలో భాగంగా జిల్లా నుండి అనేకమంది గొల్ల కురుమలు డీడీలు కట్టడం జరిగింది కానీ గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ చేయలేదని ఆవేదన చెందారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డీడీలు కట్టిన వారికి గొర్రెలు పంపిణీ చేయాలని గత ప్రభుత్వానికి విన్నపం చేసిన పట్టించుకోలేదని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ గొల్ల కురుమలను డీడీలు కట్టించుకోని గొర్రెలు పంపిణీ చేయకుండా మోసం చేశాడని అన్నారు.వెంటనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి డీడీలు కట్టిన గొల్ల కురుమలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. అనంతరం వెంకన్న యాదవ్ మాట్లాడుతూ... గొర్రెల లబ్ధిదారుల సమస్యలను ఉమ్మడి జిల్లా మంత్రుల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తారని తెలిపారు.

## -చిన్నగూడూరు మండల కేంద్రంలో ఎస్ బి ఐ సర్వీస్ పాయింట్ ప్రారంభం

### ఎస్ బి ఐ జిల్లా ఏరియల్ సేల్స్ మేనేజర్ మనోజ్



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ బి ఐ మినీ బ్యాంక్ సేవలను మండల గ్రామ, ప్రజలు వినియోగించుకోవాలని ఎస్ బి ఐ జిల్లా ఏరియల్ సేల్స్ మేనేజర్ మనోజ్ తెలిపారు. సోమవారం ఆయన ఆన్లైన్ సెంటర్ మహేష్ ఏర్పాటు చేసిన ఎస్ బి ఐ మినీ బ్యాంక్ ప్రారంభోత్సవ సందర్భంగా పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో ఆన్లైన్ సెంటర్ మహేష్ ఏర్పాటు చేసిన ఎస్ బి ఐ సర్వీస్ పాయింట్ లో కొత్తగా ఖాతాదారులుగా చేరవచ్చునని డబ్బులు విడిపించడం, చెల్లించడం ఎస్బిఐ ఖాతాదారులకు ఎలాంటి చెల్లింపులు లేకుండా లావాదేవుడు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశోక్, రాజిరెడ్డి, మాచర్ల ఉపేందర్ గాడిపెల్లి శ్రీనివాస్, అనంతగిరి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో ఘనంగా బొడ్రాయి పండుగ ఉత్సవాలు

### ఉత్సవాలలో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి



టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:

వరంగల్ జిల్లా రంగసాయిపేటలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. సోమవారం రోజున హోమం కార్యక్రమాలు ప్రారంభమై 3000 వేల మంది దంపతులు ఉదయం నుండి మధ్యాహ్నము వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా నగర మేయర్ గుండు సుధారాణి, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, కొల్లూరి యోగానంద్, కేడల జనార్ధన్ పాల్గొన్నారు. హోమంలో పాల్గొన్న దంపతులను నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేసి, 300 వందల హోమాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిర్వహలు మాట్లాడుతూ హోమంలో దంపతులు పాల్గొని, భక్తితో అందరూ హోమం కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తిచేశారు. ఈ కార్యక్రమంలో వేద పండిత బ్రాహ్మణులు, స్థానిక పురోహితులు వెలిదే ప్రదీప్ శాస్త్రి, వెలిదే భార్గవ్ శర్మ, ప్రభాకర్ శర్మ, నరసింహామూర్తి శాస్త్రి, చేతుల మీదుగా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగసాయిపేట యూత్ ఫోర్స్ ఆర్ వైఎఫ్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కుల సంఘాల పెద్దలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## బాల్యమిత్రుడి కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సాయం



టైమ్స్ ఆఫ్ వార్త - దేవరుప్పల

జనగామ జిల్లా:దేవరుప్పల మండలం చిన్నమడూరు గ్రామంలో నంగునూరు సుజాత భర్త శ్రీను ఆకస్మిత రోడ్డు ప్రమాదంలో మరణించగా మేము ఉన్నామంటూ ఆపన్న ఆస్తులు అందించిన సుజాత తోటి విద్యార్థులు 40 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది శ్రీను తన బైక్ పై వస్తుండగా రఘునాథపల్లి వద్ద ఆర్టీసీ బస్సు వెనక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం ఇద్దరు ఆడపిల్లలు పేద కుటుంబం అయినందున తోటి పదవ తరగతి విద్యార్థులు అందరూ కలిసి ఆర్థిక సాయాన్ని కుటుంబానికి ఎంతో కొంత సహకారంగా ఉంటుందని అందించమన్నారు ఈ కార్యక్రమంలో వంగ అర్జున్ గురిగే నరసింహ ముడికే ఆంజనేయులు డి శ్రీనివాస్ కే కరుణాకర్ ఏ రవికుమార్ బి రాజు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన పి.వెంకట్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



:నాగారం ఎస్సై గా పి.వెంకట్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తామనీ ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమన్వయం అందిస్తూ,సమస్యలు పరిష్కరిస్తూ,శాంతి భద్రతలు పరి రక్షించడానికి కృషి చేస్తానని మండల ప్రజలంతా సహకరించాలని కోరారు.ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

## రైతుసంఘాల ఛలో ఢిల్లీ

- అష్టదిగ్బంధనం చేసిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి12 : రైతు సంఘాలు మరోసారి కదం తొక్కాయి. తమ డిమాండ్లు నెరవేర్చా లని డిమాండ్ చేస్తున్నాయి. మంగళ వారం దేశ రాజధానిలో భారీ నిరసన తెలియజేస్తామని స్పష్టం చేశాయి. దీంతో అప్రమత్తం అయిన ప్రభుత్వం ఢిల్లీని దిగ్బంధనం చేసింది.ఈ క్రమంలో ఢిల్లీ సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ట్రాఫిక్ కూడా డైవర్ట్ చేశారు. రైతు సంఘాల నిరసన నేపథ్యంలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. రైతు సం ఘాల నేతలు, రైతులు ఢిల్లీలోకి రాకుండా అడ్డుకునేందుకు సింఘు, ఘజీపూర్, తిక్రీ సరిహ ద్దుల వద్ద బ్యారికేడ్లను ఏర్పాటు చేశారు. సరిహద్దులో గల రహదారిపై మేకులను అమర్చామని పోలీసులు తెలిపారు. బారికేడ్లు దాటి రావాలని చూసే వారి వాహనాల టైర్లు పంక్చర్ అవుతా యని స్పష్టం చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం,
13-02-2024



## మొబైల్ రైతు బజార్ సేవలను వినియోగించుకోవాలి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



ప్రజలకు సత్వర సేవలందించాలనే దృక్పథంతో మొబైల్ రైతు బజార్ వాహనాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి సోమవారం రిబ్బన్ కట్ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు కూరగాయలు, ఆకుకూరలు కొనడానికి మొబైల్ రైతు బజార్ సేవలను విని యోగించు కోవాలని, మధ్య దళారుల ప్రమేయం లేకుండా రైతు నుండి ప్రజల వద్దకు తీసుకొచ్చే మొబైల్ రైతు బజారు సేవలను వినియోగించుకోవాలని, నాబార్డ్, వ్యవసాయ, ఉద్యాన శాఖల సమన్వయ సహకారంతో భువనగిరి రైతు ఉద్యానవన ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ వారు ఈ మొబైల్ రైతు బజార్ లు నడపడం శుభపరిణామని, అన్నారు. రైతులను భాగస్వాములు చేసి మొబైల్ రైతు బజార్ సేవలను విస్తరించాలని ఆయన అధికారులకు సూచించారు తెలిపారు. మొబైల్ రైతు బజార్ ద్వారా అదనపు కలెక్టర్ స్వయంగా కూరగాయలు కొనుగోలు చేసారు. అనంతరం వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి సి. హెచ్. కృష్ణా రెడ్డి, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి అన్నపూర్ణ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, మొబైల్ రైతు బజార్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సుపారి గ్యాంగ్?

(మొదటి పేజీ తరువాయి)..

నిబంధనలకు వ్యతిరేకంగా, ప్రభుత్వానికి చెల్లించాల్సిన రాయల్టీ చెల్లించకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మట్టి అమ్ముకుంటూ లక్షల రూపాయలు గ ఉన్నత అధికారులకు ఇచ్చిన ఫిర్యాదుల పేర్కొన్నారు.

కోనూరు గ్రామానికి చెందిన లూర్ధమ్మ భర్త లూకాస్‌కు చెందిన పట్టా భూములను జమ్మాపురం గ్రామపంచాయతీకి చెందిన పామిశెట్టి ప్రకాష్, కొప్పుల బాలస్వామి కొప్పుల రవికుమార్ పసల అమృతయ్య నయీమ్ అనుచరుడు చిన్న బత్తిని బెంజమిన్, కనక మీరీలు కలిసి గతంలో ఆక్రమించేందుకు ప్రయత్నించగా సదరు పట్టేదారు భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీస్ అధికారులు విచారించి క్రైమ్ నెంబర్ 429/2021 లో అండర్ సెక్షన్ 143, 149, 323, 427, 504 రీడ్ విత్ 149 ఐపిసి కింద కేసు నమోదు చేసి కోర్టులో రిమాండ్ చేశారు. పోలీస్ అధికారులు చార్జీషీట్ ను భువనగిరి ప్రిన్సిపల్ జ్యుడీషియల్ సివిల్ జడ్జి ముందు సమర్పించగా ప్రస్తుతం సి సి నెంబర్ 121/2021 ద్వారా క్రిమినల్ కేసు నడుస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కోనూరు గ్రామ పరిధిలో సదరు ఫిర్యాదు దారుడు కలిగి ఉన్న పట్టా భూమిని కబళించాలన్న ఉద్దేశంతో అతని హతమార్చి పంబిశెట్టి ప్రకాష్, కొప్పుల బాలస్వామి, పసుల అమృతయ్య పేర్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి నేరుగా పట్టేదారు పాసు బుక్కులను అందజేసేందుకు గాను రూ.25 లక్షలను హైదరాబాద్ సుఫారీ గ్యాంగ్ సభ్యులైన మిడ్దిదొడ్డి మహేందర్, మత్తినేని శ్రీనివాస్, కందుకూరి రమేష్, ఎర్ర శ్రీరాములు అనే వ్యక్తులతో బేరం కుదుర్చుకున్నట్లు గ్రామస్తులు ఫిర్యాదారుడికి తెలిసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సంవత్సరన్నర కాలం గడిచిపోయినప్పటికీ సుఫారీ గ్యాంగ్ సభ్యులు పట్టేదారుని హతమార్చకుండా అగ్రిమెంట్ ప్రకారం వారి పేర పట్టే దారు పాస్ బుక్ ఇవ్వకపోవడంతో వీరందరూ వ్యూహాత్మకంగా సూపర్ గ్యాంగ్ గ్రామానికి రప్పించి బంధించినట్లు తెలిసింది. సూపర్ గ్యాంగ్ సభ్యులు ఎలాగో అలాగా తప్పించుకొని పోయి ఒకరిపై మరొకరు కేసులు పెట్టుకున్నట్లు తెలిసింది. రూ. 25 లక్షలు చెల్లించిన పామిశెట్టి ప్రకాష్ భువనగిరి రూరల్ పోలీస్ స్టేషన్‌లో సుపారి గ్యాంగ్ ఐదుగురు సభ్యులపై ఫిర్యాదు చేయగా, భువనగిరి రూరల్ పోలీసులు ఉపాధి గ్యాంగ్ సభ్యులపై క్రైమ్ నెంబర్. 304/2023 ద్వారా కేసు నమోదు చేసి భువనగిరి జూనియర్ సివిల్ జడ్జ కోర్టులో చార్జ్ షీట్ నమోదు చేయగా సి సి నెంబర్ 788/2023 ద్వారా ట్రిబుల్ కేసు నడుస్తుంది. అదేవిధంగా సదరు ఫిర్యాదుదారుడు కొనుగోలు చేసిన భూమితో పామిశెట్టి ప్రకాష్, పసల అమృతయ్యా, కొప్పుల బాలస్వామి అతని అనుచరులకు ఎటువంటి సంబంధం లేకున్నప్పటికి అదే గ్రామానికి చెందిన పామిశెట్టి శారమ్మ, పి అబేలీ, పి అలెగ్జాండర్, పి భర్తలో అనువారలతో రూ.20 లక్షలు ఇస్తానని మభ్యపెట్టి , కోర్టు ఖర్చులను వారే ఇచ్చుకొని వారితో ఫిర్యాదుదారుడిపై భువనగిరి కోర్టులో సివిల్ కేసులు 2020 సంవత్సరంలో నామోదింపే చేశారు. ఓఎస్ 19/2020 నమోదైన కేసు 2 అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో నడుస్తుందని ఫిర్యాదు దారుడు కలెక్టర్‌కు, రాచకొండ పోలీస్ డిసిపికు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ నేపద్యంలో ఉన్నత అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్న అంశాలపై, సఫారీ గ్యాంగ్ కు లక్షల రూపాయలు ఇచ్చిన వారిపై, తీసుకున్న వారిపై సమగ్ర విచారణ జరిపి, క్రిమినల్ కేసులో బెయిల్ పై ఉంటూ అసాంఘిక కార్యక్రమా లకు పాల్పడుతూ వారి నుండి ఫిర్యాదుదారుడి ప్రాణ హాని కలుగకుండా రక్షణ కల్పిస్తూ, వారిపై చట్టపర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తున్నాడు.

## సంతకాలు పెట్టి అప్పగించారు

(మొదటి పేజీ తరువాయి)..

చూస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. వాస్తవాలు సభకు తెలియాలనే ఉద్దేశంతో అసెంబ్లీలో ప్రజంటేషన్‌కు తమకు అవకాశం ఇవ్వాలని కోరామని, కానీ తమకు అవకాశం ఇవ్వలేదని చెప్పారు. పోతిరెడ్డిపాడు కోసం పేగులు తెగేదాక కొట్లాడింది బిఆర్ఎస్సేనని, కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకున్నారని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్లి స్టే తెచ్చామని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఒక నెలలోనే కృష్ణా జలాల పునఃపంపిణీకి కేంద్రానికి లేఖ పెట్టామని చెప్పారు. ఒకటిన్నర సంవత్సరం అయినా కేంద్రం స్పందించకుంటే తాము సుప్రీంకు వెళ్లామన్నారు. కృష్ణా జలా ల పంపిణీపై కేంద్రానికి 27 లేఖలు రాశామని తెలిపారు. 299 టిఎంసిల వాటాకు ఆద్యులే గత కాంగ్రెస్ పాలకులని హరీశ్‌రావు విమర్శించారు. నెల రోజుల్లో ప్రాజెక్టులు కెఆర్ఎంబికి అప్పగిస్తామని ఈ ఏడాది జనవరి 17 నాటి భేటీలో ప్రభుత్వం తెలిపిందని ఆరోపించారు. దీని వల్ల తెలంగాణ ఇంజనీర్లు డ్యామ్‌లపైకి వెళ్లాలంటే కెఆర్ఎంబి అనుమతి కావాలని పేర్కొన్నారు. ప్రాజెక్టుల అప్పగింతపై జనవరి 18న అన్ని పత్రికల్లో పతాక శీర్షికలో వార్తలు వచ్చాయని గుర్తు చేశారు. అందుకే తాను జనవరి 19న ప్రెస్‌మీట్ పెట్టి ప్రభుత్వాన్ని అప్రమత్తం చేశానని వివరించారు. జనవరి 17న జరిగిన భేటీ అంశాలు మరునాడే బయటకు వచ్చాయని హరీశ్‌రావు చెప్పారు. కానీ అందులో తప్పు ఉందని ప్రభుత్వం గుర్తించి జనవరి 27న మంత్రి కేంద్రానికి లేఖ రాశారని చెప్పారు. మరి అదే మంత్రి పది రోజులపాటు ఏం చేశారని, ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఫిబ్రవరి 1 నాటి రెండో సమావేశంలోనూ ప్రాజెక్టులు అప్పగిస్తామని ప్రభుత్వం తెలిపిందని ఆరోపించారు. నీటి వాటాల్లో 50:50 కావాలని కేంద్రానికి లేఖ రాశామని, తమపై బురదజల్లాలని కాంగ్రెస్ నేతలు చూస్తున్నారని మండిపడ్డారు.

**బిఆర్ఎస్ పోరాటం వల్లే ట్రైబ్యునల్ ఏర్పాటు :** బిఆర్ఎస్ పోరాటం వల్లే కృష్ణా జలాల పంపిణీకి ట్రైబ్యునల్ ఏర్పాటు చేశారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రాణాలు పోయినా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేయలేదు అని ఉద్ఘాటించారు. సోనియా గాంధీని కెసిఆర్ దేవత అన్నారని కాంగ్రెస్ సభ్యులు అంటున్నారని, కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోనియాగాంధీని బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పరిస్థితి కుడిదిల పడ్డ ఎలుక లెక్క అయ్యిందని ఎద్దేవా చేశారు. స్మితా సబర్వాల్ ప్రాజెక్టులు కేంద్రానికి ఇస్తున్నట్లు ఎక్కడా చెప్పలేదని, అపరేషన్ ప్రోటోకాల్ నిర్ణయం అయ్యేదాకా 50:50 ఇవ్వండి అని కేంద్రానికి రాశారని గుర్తు చేశారు. కెఆర్ఎంబి ప్రాజెక్టుపై స్మితా సభర్వాల్ తరహాలోనే రాహుల్ బొజ్జా కూడా కేంద్రానికి లేఖ రాశారని పేర్కొన్నారు.

# అంగన్వాడీలో నీళ్ల చారు, ఉడకని భోజనం

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు...**







టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలోని ఎమ్మెస్సీఫారం అంగన్వాడీ కేంద్రంలో నాసిరకం బోజనం పెడుతున్నారని గ్రామానికి చెందిన మహమ్మద్ జైనుద్దీన్ ఆరోపించారు. అంగన్వాడి సెంటర్లో నాసిరకం బోజనం తిన్న తన మనవడు మహమ్మద్ ఆఫీస్ గతవారం రోజుల క్రితం అస్వస్తతకు గురయ్యారని తెలిపారు. సోమవారం అంగన్వాడి సెంటర్ కు వెళ్లి తన మనవడి కు అన్నం పెట్టాలని టీచర్ను కోరగా ఉడికి ఉడకని అన్నం,నీళ్ల పప్పుచారును ఇవ్వడంతో సదరు వ్యక్తి గ్రామపంచాయతీ కార్యదర్శికి పిర్యాదు చేశారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ... గతవారం రోజుల క్రితం అంగన్వాడి సెంటర్ లో పెట్టిన భోజనంతో తన మనుమడు అనారోగ్యం పాలు అయ్యాడని వాపోయారు. బోధన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించగా ఆసుపత్రి బిల్లులతో తడిసి మోపెడయిందని ఆవేదన వ్యక్తం చేశారు, అంగన్వాడి సెంటర్ కు వెళ్లి పలుమార్లు టీచర్ కు ఫిర్యాదు చేసినా తమపై అంగన్వాడీ టీచర్ ఆగ్రహం వ్యక్తం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయమై ఎడపల్లి తహసీల్దార్ కు, గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేశానని తెలిపారు. స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి సంబంధిత టీచర్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్దిదారులకు సెంటర్ లొనే భోజనం పెట్టాల్సి ఉండగా నిబంధనలకు విరుద్ధంగా భోజనం ఇంటికి ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. మరోసారి ఇలాంటి తప్పులు జరిగితే సంబంధిత ఉన్నతా ధికారులకు ఫిర్యాదు చేస్తానని కార్యదర్శి హెచ్చరించారు.

# వర్ధన్నపేటలో కేసిఆర్ దిష్టిబొమ్మ దహనం రాస్తారోకో

**రొయ్యల పులుసుకు తెలంగాణ జలాలను ఆంధ్రాకు పంపిన ఘనుడు కేసిఆర్**

**కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు**

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా ప్రతినిధి:





నల్గొండ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టనున్న బహిరంగ సభను నిరసిస్తూ కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. రొయ్యల పులుసుకు తెలంగాణ జలాలను ఆంధ్రకు అమ్ముకున్నారని కిసాన్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కెసిఆర్ దిష్టిబొమ్మకు చేపల పులుసు తినిపించి వినూత్న నిరసనను కాంగ్రెస్ నేతలు తెలిపారు. అనంతరం కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు, వర్ధన్నపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్య నారాయణ మాట్లాడుతూ కెసిఆర్ చేసిన తప్పుకు తెలంగాణ రైతాంగానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. జగన్ సర్కారుతో రూపాయి కారు ఒప్పందం వల్లే కృష్ణా జలాలు దారి మళ్లాయాయని నేతలు ఆక్షేపించారు. బీఆర్ఎస్ చేసిన తప్పు కాంగ్రెస్ పార్టీపై రుద్దడం హేయమైన చర్యగా నేతలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మహమ్మద్ చోటు, పోశాల వెంకన్న గౌడ్, కౌన్సిలర్ సమ్మెట సుదీర్, గుంటి కుమారస్వామి, తాల్లపెల్లి శ్రీనివాస్, సమ్మయ్య తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్రంలోనే అన్యాయం!

(మొదటి పేజీ తరువాయి)..

ఆ రాష్ట్రం భారీగా తరలించుకుపోతున్నా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపడ్డారు. ఏపీ ప్రభుత్వంతో కేసీఆర్ సర్కారు కుమ్మక్కైందని ఆరోపించారు. కృష్ణా ప్రాజెక్టులను బోర్డుకు అప్పగించినది గత ప్రభుత్వమేనని పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో కృష్ణాబోర్డుకు ప్రాజెక్టుల అప్పగింత అంశంపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీపీ) ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, కడియం శ్రీహరి పలుమార్లు అడ్డుతగిలే ప్రయత్నం చేసినా.. స్పీకర్ ప్రసాద్‌కుమార్ జోక్యం చేసుకొని మంత్రిని మాట్లాడనివ్వాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ చెప్పిన అంశాలు ఆయన మాటల్లోనే.. "2020లో శ్రీశైలం ప్రాజెక్టు నుంచి పోతిరెడ్డిపాడు ద్వారా 92,500 క్యూసెక్కుల నీటిని తరలించుకుపోవడానికి ఏపీలోని వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నంబర్ 203 తెచ్చినా కేసీఆర్ సర్కార్ అడ్డుకోలేదు. ఏపీ ప్రభుత్వంతో కుమ్మక్కయ్యారు. కృష్ణా నుంచి రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించుకుపోయేందుకు ఏపీ రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టినా పట్టించుకోలేదు. పోతిరెడ్డిపాడు ద్వారా 1983లో 11,150 క్యూసెక్కుల నీరు తరలిస్తే.. 2005లో వైఎస్సార్ ప్రభుత్వం దానిని 44,000 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచింది. జగన్ వచ్చిన తర్వాత పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని ఏకంగా 92,500 క్యూసెక్కులకు పెంచారు. పోతిరెడ్డిపాడు ద్వారా 2004 నుంచి 2014 వరకు 727 టీఎంసీలను తీసుకెళ్తే.. 2014 నుంచి 2024 వరకు ఏకంగా 1,201 టీఎంసీలను ఏపీ తరలించుకుపోయింది.

**ఏనాడూ అభ్యంతరం తెలపలేదు**

2014లో కేంద్ర ప్రభుత్వం కృష్ణాజలాల్లో నీటి వాటాను తెలంగాణకు 299 టీఎంసీలు, ఏపీకి 512 టీఎంసీలుగా నిర్ణయిస్తే.. అప్పటి సీఎం కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రి ఏమాత్రం అభ్యంతరం తెలపలేదు. సాగునీటి మంత్రిగా హరీశ్‌రావు ఢిల్లీ వెళ్లి 299 టీఎంసీలకు ఒప్పుకొని.. కృష్ణా జలాల్లో తెలంగాణకు శాశ్వత నష్టం చేకూర్చారు. 2015 నుంచి 2023 వరకు ఏటా ఢిల్లీలో జరిగిన సమావేశాల్లో పాల్గొన్న కేసీఆర్, హరీశ్‌రావు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అభ్యంతరాలేమీ తెలపలేదు. అప్పటివరకు ఉన్న ప్రాజెక్టుల కోసం 299 టీఎంసీలకు ఒప్పుకొన్నవాళ్లు.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు అవసరమైన 225 టీఎంసీల గురించి గానీ, కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమైన 206 టీఎంసీల గురించి గానీ ఏనాడూ అడగలేదు. ఎస్ఎల్‌బీసీ, కల్వకుర్తి, నెట్టెంపాడు, పాలమూరు-రంగారెడ్డిలకు అవసరమైన నీటి గురించి కేంద్రాన్ని నిలదీయలేదు.

**అపెక్స్ కమిటీ సమావేశంలో కేసీఆర్ సైతం..**

2016 సెప్టెంబర్ 16న ఢిల్లీలో జరిగిన తొలి అపెక్స్ కమిటీ సమావేశానికి అధికారులతో పాటు అప్పటి సీఎం కేసీఆర్, హరీశ్‌రావు హాజరయ్యారు. అప్పుడు కూడా కృష్ణాలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీల నీటి వాటాకు ఒప్పుకొని వచ్చారు. నీటి వాటాలపై ట్రిబ్యునల్ తీర్పు వచ్చేదాకా పాత ఒప్పందమే కొనసాగించాలంటూ రెండో అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో కూడా కేసీఆర్ అంగీకరించడం రాష్ట్రానికి తీరని ద్రోహమే. బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల హయాంలో నీటిపారుదల శాఖలో జరిగిన అవినీతి, అన్యాయం స్వతంత్ర భారత చరిత్రలో ఎక్కడా జరగలేదు. ఇంతా చేసి తెలంగాణ ప్రజానీకంలో అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకే వాస్తవాలతో ప్రజెంటేషన్ ఇస్తున్నాం. కృష్ణానీటి వాటాలో అన్యాయంపై మేం పోరాడుతాం.

ఏపీ ప్రయోజనం కలిగేలా చేశారు ఏపీ సీఎం జగన్, అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ గంటల కొద్దీ ఏకాంత చర్చలు చేసుకున్నారు. రాయలసీమ ప్రాజెక్టు టెండర్లు ముగిసేదాకా కేసీఆర్ అపెక్స్ కమిటీ సమావేశానికి హాజరుకాకుండా ఏపీకి ప్రయోజనం కలిగేలా వ్యవహరించారు. కేసీఆర్ తెలంగాణ నీళ్లను ఏపీకి ఇస్తున్నారంటూ జగన్ ఆ రాష్ట్ర అసెంబ్లీలో పొగడటం నిజం కాదా? అసెంబ్లీ ఎన్నికల చివరిరోజున నాగార్జునసాగర్‌ను ఏపీ ప్రభుత్వం అనధికారికంగా తమ చేతుల్లోకి తీసుకోవడం వెనుక రాజకీయం లేదా? కుడికాల్వ గేట్లు ఎత్తి నీటిని తరలించుకోవడం వాస్తవం కాదా? ఈ ఘటనపై కేసీఆర్ ఇప్పటివరకు ఒక్కమాట కూడా మాట్లాడలేదు.

## కృష్ణాపై విజయం సాధించాం

- కెటిఆర్ ట్విట్టర్ ఆనందం

హైదరాబాద్,ఫిబ్రవరి12 : కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించబోమంటూ సోమవారం తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్న వేళ మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా ఆసక్తికరంగా స్పందించారు. బీఆర్ఎస్ తలపెట్టిన 'ఛలో నల్గొండ ఎఫెక్ట్!' కారణంగా అధికార పార్టీ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతోందని వ్యాఖ్యానించారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ సాధించిన తొలి విజయం ఇదని ఆయన అభివర్ణించారు. కృష్ణా నది ప్రాజెక్టుల నిర్వహణను కేంద్రానికి అప్పగించడానికి నిరసనగా రేపు (మంగళవారం) నల్గొండలో బీఆర్ఎస్ పార్టీ తలపెట్టిన 'ఛలో నల్గొండ' ఒత్తిడి కారణంగానే కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్ట బోతోందన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు తీర్మానాన్ని ప్రవేశపెట్టనుందని కేటీఆర్ ప్రస్తావించారు. ఈ ట్వీట్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫొటోని కేటీఆర్ జోడించారు.

## కెఆర్ఎంబిపై అసెంబ్లీలో తీర్మానం

- మేం మద్దతు ఇస్తామన్న కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి12 : కృష్ణా నది పై ఉన్న ప్రాజెక్టులను కేంద్ర ప్రభు త్వానికి అప్పగించ బోమంటూ అసెం బ్లీలో తీర్మానం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. చేసిన తప్పును సరిదిద్దుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు అన్యాయం జరిగిందంటూ లేనిపోని ఆరోపణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను బద్నాం చేసే ప్రయత్నం చేస్తున్నదని మండిపడ్డారు. అసెంబ్లీలో ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్ ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ నీటి హక్కులను వదులుకునే మనిషి కాదన్న సంగతి ప్రజలందరికీ తెలున్నారు. జలాల సాధన కోసమే తెలంగాణ ఉద్యమం చేశామని, కాబట్టి నీటి హక్కుల విషయంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఎప్పటికీ రాజీ పడబోదని తేల్చి చెప్పారు. కృష్ణానదిపై ఉన్న ప్రాజెక్టులను కేంద్రానికి అప్పగించడానికి జరిగిన సమావేశాల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రాజెక్టులను ధారాదత్తం చేసి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని, దాన్ని కప్పిపుచ్చుకోవడానికి తమపై లేనిపోని ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. కేఆర్ఎంబీకి ప్రాజెక్టులను అప్పచెప్పే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటూ శాసన సభ, మండలిలో తీర్మానం తీసుకరావాలని, తమ పాపాలను ప్రక్షాళన చేసుకోవాలని చెప్పారు. తెలంగాణ హక్కుల విషయంలో బీఆర్ఎస్ సంపూర్ణ మద్దత్తు ఉంటుందని స్పష్టం చేశారు.

## రాజస్థాన్‌లో ఘోర ఘటన

- ఉద్యోగాల ఆశచూపి అంగన్‌వాడీలపై సామూహిక అత్యాచారాం
- మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్లపై కేసులు

జయపుర,ఫిబ్రవరి12 : ఉద్యోగం ఆశ చూపించి 20మంది మహిళలపై ఇద్ద రు అధికారులు అత్యాచారానికి పాల్ప డ్డారు. ఈఘోర ఘటన రాజస్థాన్ లోని పాలి జిల్లా సిరోహిలో కేసు నమోదైంది. సిరోహి మున్సిపల్ కౌన్సిల్ ఛైర్మన్ మహేంద్ర మేవాడా, మాజీ కమిషనర్ మహేంద్ర చౌదరిపై గ్యాంగ్ రేప్ కేసు ఫిర్యాదు వచ్చింది. రెండు నెలల క్రితం అంగన్ వాడీలో ఉద్యోగం ఇప్పిస్తానం టూ పాలి జిల్లాకు చెందిన మహిళపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు డీవైఎస్పీ పరాస్ చౌదరికి ఫిర్యాదు చేసింది. తనతో పాటు మరో పది 15 మందికి ఓ చోట వసతి ఏర్పాటు చేసి, తినే ఆహారంలో మత్తు పదార్థాలు కలిపి ఇచ్చారని, తర్వాత ఛైర్మన్, కమిషనర్ వారిపై సామూహిక అత్యాచారం చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066